



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 15




## ఘనంగా పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద

# కార్తీక వనభోజన మహోత్సవం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక కాలంలో మన సంస్కృతి సాంప్రదాయాలు, పండుగలను మరువకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం రాప్తాడు మండల అధికారుల ఆధ్వర్యంలో పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద జరిగిన కార్తీక వనభోజన మహోత్సవం సందడి వాతావరణంలో సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎమ్మార్వో విజయ కుమారి ఇతర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత అధికారులు, మార్కెట్ యార్డు సభ్యులు, మహిళలతో కలిసి ఉసిరి చెట్టు నాటి పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు, నాయకులు, మహిళలతో కలసి ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. అధికారులు, వంట వారితో కలసి వంటల తయారీలో పాల్గొన్నారు. అతర్వాత అంతా కలిసి సామూహిక వన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చాలా మంది నేటి ఆధునిక కాలంలో

4 లో

- ❖ కార్తీక వనభోజన మహోత్సవంలో సందడిగా గడిపిన పరిటాల సునీత
- ❖ ఎద్ద ఎత్తున పాల్గొన్న అధికారులు, ప్రజలు, టీడీపీ నాయకులు
- ❖ ఉసిరి మొక్క నాటి పూజలు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- ❖ మన సంస్కృతి సాంప్రదాయలను మరవకూడదన్న ఎమ్మెల్యే సునీత




# చిరస్మరణీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

### 150 ఏకతా పాద యాత్ర... జెండా ఊపి ర్యాలీని పారంభించిన సఎమ్మెల్యే సభ్యులు కందికుంట

భారతీయుడు గర్వించదగ్గ వ్యక్తి సంవత్సరాల తర్వాత కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను మనం స్మరించుకుంటున్నామని ఆయన చిరస్మరణీయుడని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహా రాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు ఘనంగా సర్దార్ 150 ఐక్యత ఏక్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ మార్చ్ పాదయాత్ర ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యా ర్థులు, ఉపాధ్యాయులు కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, భారత తొలి హెూమ్ మంత్రి భారతదేశాన్ని ఉక్కు సంకల్పంతో ఐక్యం చేసిన ఉక్కుమనిషి సర్దార్

04



## శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో భాగంగా శ్రీ సత్య సాయి బాబా మహాసమాధిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.రామకృష్ణ దర్శించుకున్నారు. శనివారం శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విచ్చేయగా ఆయనకు అనంతపురం జిల్లా జడ్జి ఈ.భీమారావ, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ , జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం భారత ప్రధాని న్యాయమూర్తి శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్ట్ రత్నాకర్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ప్రశాంతి నిలయంలో స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనంతరం ఆయనకు ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ జ్ఞాపకిల అందజేశారు.

# 6 నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం..

### ఎమ్మెల్యే దగ్గుపాటి

- ◆ డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం
- ◆ అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం
- ◆ గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారన్న ఎమ్మెల్యే
- ◆ కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం కార్పొరేషన్:** వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్ లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100% పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు.

4 లో..

# రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు

## హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడి దారుణం

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే శనివారం హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి జరిగిందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి బాధ్యులు ఎవరో సీసీ కెమెరాల్లో రికార్డయి ఉందని, తక్షణం వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసుశాఖను కోరారు. ప్రజలకు మంచి చేయడం చేతగాక ప్రశ్నిస్తే ఇలా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేయడం, సిబ్బందిని విచక్షణా రహితంగా కొట్టడం హేయనీయమని పేర్కొన్నారు. ఈ రోజు అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.

## దుకాణంలోకి దూసుకు వెళ్లిన ఇన్నోవా వాహనం

**ముగ్గురికి తీవ్ర గాయాలు**



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కదిరి రహదారిలో కూరగాయల దుకాణంలోకి శనివారం ఇన్నోవా వాహనం దూసుకు వెళ్లిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన తెలిపిన వివరాల మేరకు ఇన్నోవా కారు రాయచోటి నుండి కదిరి వైపుకు వెళుతుండగా బస్టాండ్ కూడలి ఆకస్మాత్తుగా కూరగాయల మార్కెట్ పెట్టి దూసుకొచ్చిందన్నారు. ఆ సమయంలోకూరగాయలు కొనుగోలు చేస్తున్న పాలెం శంకర, పి.శంకర, బి మంజు నాథ్ గాయాలతో స్థానిక ప్రభుత్వ వైద్య కేంద్రంలో చికిత్స ప్రథమ చికిత్స చేసి కదిరి ఏరియా ఆసు పత్రికి 108 వాహనంలో తరలించారు. మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. రెండు తోపుడు బండ్లు, ఒక కూరగాయలు అంగడి పూర్తిగా ధ్వంసం అయినట్లు ఎఎస్ఐ కిషోర్ రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్య కేంద్రంలో ఇద్దరు డాక్ట ర్లు విధులు నిర్వహిస్తున్న వారు లేకపోవ డంతో గాయపడిన వారినివారి బంధువులు ఆవేదన చెందారు. ఏఎస్ఐ కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మన మిత్ర కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీడీవో

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని 15 సచివాలయ పరిధిలోని 317 క్లస్టర్లకు అధికారుల ద్వారా ఇంటి సర్వే నిర్వహించారు ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 18567 హౌస్ హోల్డర్స్ ఉన్నారు. శనివారం కొడిగెనహళ్లి హెన్నంపల్లి సిరికోళం నరసాపురం పంచాయతీలలో ఎంపీడీవో రెడ్డప్ప పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ 9552300009నంబర్ ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందిస్తున్న సంగతి తెలుసియిదే. ఇందులో భాగంగా విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లు, ప్రజలకు రేషన్ కార్డుల సేవలు, తల్లిదండ్రులకు తల్లికి వందనం పథకం స్టేటస్, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం స్టేటస్ తెలుసుకునే వెసులు బాటు కల్పించారు. అలాగే ఆర్టీసీ బస్ టికెట్ల నుంచి దేవాలయాల సేవల వరకూ.. రెవెన్యూ సేవల నుంచి కరెంట్ బిల్లుల చెల్లింపుల వరకు అనేక సేవలు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందుతాయని తెలిపారు



# కేజీబీవీలో విద్యార్థులకు వాష్ అండ్ క్విట్ ప్రాక్టికల్ డెమో



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:-** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు శనివారం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశీలించి, జరుగుతున్న శుభ్రత పనుల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి వారు ఉపయోగించే బెడ్స్, దుప్పట్లు, గదుల పరిశుభ్రత సక్రమంగా ఉందా లేదా అంటూ వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల పరిశుభ్రత విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత కీలకమని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత చేతులు సరిగా కడుక్కోవడం తప్పనిసరి"అని చెప్పారు. కలెక్టర్ సూచనల మేరకు విద్యార్థుల అవగాహన కోసం"వాష్ అండ్ క్విట్"చేతుల పరిశుభ్రత డెమన్‌స్ట్రేషన్‌ను ప్రాక్టికల్‌గా నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతలో ఇది కీలకమైన అంశమని, ప్రతి విద్యార్థి దీనిని నిత్యం పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎవరూ బహిరంగ మలవిసర్జన చేయకుండా చూడాలని, పరిశుభ్రమైన సమాజం నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత, డీఈఓ కిష్టప్ప, ఎంఈవో, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అవయవదానంతో మరొకరికి పునర్జీవం

**- ఆకుతోటపల్లిలో ఆరవ రోజు కొనసాగిన ఎస్కేయూ ఫార్మసీ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అవయవదానంతో.. మరొక వ్యక్తి ప్రాణాన్ని నిలిపి.. పునర్జీవం ఇచ్చిన వారవుతారని.. వక్తలు తెలిపారు. శనివారం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఆరవ రోజు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా "అవయవ దానం పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనరుల నిపుణుల రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, ప్రజా ఆరోగ్య వేదిక శ్రీనివాసరావు, మెడికల్ రెప్ ఎస్. తిరుపాల్, ఆపిల్స్ ఎన్‌జీఓ పాల్గొని అవయదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. జి. సోమశేఖర్ ,శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ డీఓవి ప్రొఫెసర్ జీవి. రమణ , బీఈడీ బోధనా ఫ్యాకల్టీ డా. వి. అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుతోటపల్లి పంచాయతీ కార్యదర్శి డి. మల్లికార్జున, వారి బృందం స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ ను స్వీకరించారు. బి.ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. సత్య సౌమ్య పాల్గొన్నారు.

## మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలు తెలపండి

**ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ విజయశ్రీ**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 15:** ప్రభుత్వం మెడికల్ కళాశాల పరిధిలో కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేయనున్న పోస్టులకు సంబంధించి ప్రాథమిక మెరిట్ లిస్ట్ విడుదల చేయడం జరిగిందని ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ తెలిపారు. వీటికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 17వ తేదీ నుంచి 19వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి ఆధారాలతో వాటిని జత చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అందించాలని ఆమె తెలిపారు. తుది మెరిట్ లిస్ట్ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఆసుపత్రి ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు మృతి





**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 15:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో వైద్యం కోసం వచ్చిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటు చసుకుంది. వైద్యం కోసం వచ్చిన వృద్ధుడు ఓపి తీసుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. మరో వ్యక్తి సందర్శకుల వసతి కేంద్రం వద్ద అపస్మాక స్థితిలో పడి ఉన్న విషయాన్ని గుర్తించి సమాచారాన్ని వైద్యులకు తెలియజేశారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను మార్చురీ గదిలో భద్రపరిచినట్లు వైద్యులు తెలిపారు. తగిన ఆధారాలతో వస్తే వారికి మృతదేహాలను అప్పగించడం జరుగుతుందని తెలిపారు.



## ప్రత్యేక పూజలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆల య శు ద్ధి, అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యం సమర్పించారు. విచ్చేసిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆలయాలు కిటకిట లాడాయి. శ్రీరామ నామ స్మరణతో భక్తులు ఆధ్యాత్మికతలో ఆసీనులయ్యారు.

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**నార్పల మేజర్ న్యూస్:** ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మేజర్ పంచాయితీ సర్పంచ్ మన్నీల సుప్రియ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మమతా దేవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పరిసరాల పరిశు భ్రత పై పంచాయతీ కార్యాలయం నుండి దిగుమరి రోడ్డు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం బాలుర పాఠశాల క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియం వెనుక భాగాన ఉన్న చెత్త దిబ్బలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో పాటు వివిధ ప్రభుత్వ రంగాల ప్రభుత్వ ఉద్యోగులు పారిశుద్ధ్య పనులను చేసారు. బాలుర పాఠశాలలోని విద్యార్థులకు చేతులు పరిశుభ్రంగా ఎలా కడుక్కోవాలి, చుట్టుపక్కల పరిసరాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్న విషయాల గురించి ఎంపీడీవో క్లుప్తంగా వివరించారు. పరిసరాల పరిశుభ్రత లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో శ్యామల పిలుపునిచ్చారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మమతా దేవి, డిప్యూటీ ఎంపీడీవో శ్యామల, ఎంఈఓ కృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్, వివిధ ప్రభుత్వ రంగాల ఉద్యోగులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చినిగిన చొక్కా అయినా తొడుక్కో... ఒక మంచి పుస్తకం కొనుక్కో

**కొనకొండ్ల శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్** : చినిగిన చొక్కా అయినా తొడుక్కో – ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న పెద్దల నానుడిని ప్రతి ఒక్కరు అనుసరించి పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని గ్రంథాలయ అధికారి వన్నూరు స్వామి, ఉపాధ్యాయులు చంద్రమౌళి తెలిపారు. శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి టి వన్నూరు స్వామి స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకం విలువను, వాటి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పుస్తకం ఒక మంచి నేస్తమని, పుస్తకాలను చదవడం ప్రాథమిక స్థాయి నుంచే అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకమని, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకం అని తెలిపారు. పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానం, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు – కథల పుస్తకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

---

## సామాజిక పరిశుభ్రత
# మనందరి బాధ్యత

**ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి అన్నారు. పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మొదటి సెక్టార్ పరిధిలోని 11వ అంగన్వాడి కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛంద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై చిన్నారులకు, తల్లులకు అవగాహన కల్పించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని తెలిపారు. తాగునీటి వనరుల వద్ద పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించడం అలవాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా, తడి చెత్త, పొడి చెత్త పోగు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించి వారికి సహకరించాలన్నారు. రోజు స్నానం ఆచరించడం, తరచూ చేతివేళ్ల గోళ్లు కత్తిరించి, చేతుల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. కేంద్రం పరిసరాల్లో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ ధనలక్ష్మి, చిన్నారులు వారి తల్లులు పాల్గొన్నారు.

---

# ఈ పంట నమోదులో అభ్యంతరాలుంటే... అధికారులకు తెలపాలి

**-మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి నమోదు చేసిన ఈ పంట నమోదు వివరాలను అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు, వాటిలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఏవో హెచ్. పెన్నయ్య తెలిపారు. శనివారం మండలంలోని చీకుల గురికి రైతు సేవా కేంద్రంలో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో ఈ పంట నమోదు వివరాలను ప్రదర్శించారు. మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాదాపుగా 34,000 వేల ఎకరాల్లో పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కంది, 17,000ఎకరాలు, మిరప 10 ,000ఎకరాలు, వేరుశనగ 1300ఎకరాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసినట్టు తెలిపారు. రైతులు ప్రదర్శనలో ఉన్న ఈ పంట నమోదు వివరాలను తెలుసుకొని పంటల వివరాల్లో ఎక్కడైనా తేడాలుంటే రైతు సేవా కేంద్రం సిబ్బంది సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ షేక్షావలి, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

---

## పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థల వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో పంచాయతీ కార్యాలయం నిర్మించడానికి మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు కీర్తిశేషులు శంకర్ నారాయణ కుమారుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ ఉచితంగా నాలుగు సెంట్లు భూమిని ఇవ్వడం జరిగిందని సర్పంచ్ రామ్మోహన్ చౌదరి తెలిపారు. ఆవులన్న గ్రామానికి కూటమి ప్రభుత్వం 32లక్షల నిధులతో సచివాలయం నిర్మాణానికి నిధులు విడుదల చేసిందని, అందుగ్గాను కూటమి ప్రభుత్వానికి, ఉచితంగా పంచాయతీ కార్యాలయానికి స్థలం ఇచ్చిన దాతలకు గ్రామ ప్రజలు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్జెఈ పరుశురాం, నాయకులు వెంకటస్వామి, ఎర్రిస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 18న రాయలచెరువులో కార్తీక దీపోత్సవం

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం గ్రామ భక్తుల ఆధ్వర్యంలో శ్రీ శివగంగ మాణిక్య సీతారామస్వామి, శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి ఈ నెల 18వ తేదీ మంగళవారం కార్తీక మాస శివరాత్రి పురస్కరించుకొని కార్తీక మహా దీపోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమమునకు విశిష్ట అతిథి విరాజానంద స్వామి, అచలానంద పీఠాధిపతి రానున్నట్లు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపలక్ష్మి ఆరాధన సహస్ర దీపాలంకరణ సహస్ర లింగార్చన సేవ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**కనేకల్లు మేజర్ న్యూస్** : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములో భాగంగా శనివారం కణేకల్ శాఖా గ్రంథాలయము నందు గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో పుస్తకం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్మంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగనాథ్ విచ్చేసారు. ప్రధానోపాధ్యాయులు రంగనాథ మాట్లాడుతూ మాట్లాడుతూ పుస్తకం హస్త భూషణం అని, విద్యార్థ దశ నుండే పుస్తక పఠనం వల్ల మేధస్సు, విజ్ఞానం పెంపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి మల్లికార్జున రికార్డు అసిస్టెంట్ ఓబులేసు, ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు జాబితా ప్రదర్శన

**-వివరాలు తెలుసుకోవాలి**
**- ఏవో మహేష్**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని 16 సచివాలయంలో రైతు సేవ కేంద్రాల్లో ఈ పంట నమో జాబితా ప్రదర్శించారు. ఈ నెల 16 వరకు సాగు చేసిన వివరాలు మరియు బీడు భూముల జాబితా సోషల్ ఆడిట్ నిమిత్తం ఉంచారు. రైతులు వారి పంట వివరాలు సరి చూసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఏవైనా కరెక్షన్స్ ఉన్న యెడల మీ రైతు సేవ కేంద్ర సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అగ్రికల్చర్ ఏవో మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# బెలుగుప్పలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర

**వ్యక్తిగత పరిశుభ్రత – సమాజ పరిశుభ్రత**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామ పంచాయతీలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం డి ఎల్ డి ఓ నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతపై మండల అధికారులు ఏవో కృష్ణ నాయక్ ,టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏపీవో మురళి కృష్ణ ఉపాధ్యాయులు వెంకట ప్రసాద్, గోపాల్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సెక్రటరీ మంజునాథ అందరూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.రామేశ్వరాలయం ఎదురుగా బీసీ కాలనీలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా చేయడం జరిగిందని, జిల్లా పరిషత్ పాఠశాల నుంచి కేజీబీవీ పాఠశాల వరకు రోడ్డుకి ఇరువైపులా కంపు చెట్లు తొలగించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న టాయిలెట్ ను పరిశుభ్రంగా చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, స్వచ్ఛభారత్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కొంగనపల్లి గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కర్నూల్ కిమ్స్ సవేరా హాస్పిటల్ నందు హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకటరామిరెడ్డి అక్కడికి వెళ్లి పరామర్శిస్తూ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటూ ధైర్యంగా ఉండు నీకు మేం అండగా ఉంటాం అంటూ భరోసా కల్పించారు. ఆయన వెంట గుంతకల్లు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కొంగనపల్లి రంగనాయకులు, కసాపురం సోమిరెడ్డి, కసాపురం మాజీ సర్పంచ్ తిక్కస్వామి, నెలగొండ, జయరామిరెడ్డి పాల్గొనడం జరిగింది.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**శాఖ గ్రంథాలయం ఉరవకొండలో పుస్తక ప్రదర్శన**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని విద్యార్థులు, నిరుద్యోగులు వాటిని సద్వినియోగం చేసుకొని వాటి ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉరవకొండ శాఖ గ్రంథాలయం అధికారి వై ప్రతాపరెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు శాఖ ఉరవకొండ గ్రంథాలయంలో శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు రావడం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. పత్రికలు చదవడం అలవాటుగా చేసుకుంటే ప్రపంచంలో నలుమూలల్లో జరిగే అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవచ్చని సూచించారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాఠశాల హెచ్ఎం శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

›› మొదటి పేజీ తరువాయి

వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదిన వార్షోత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా సర్దార్ 150 ఐక్యత ర్యాలీ పాదయాత్ర ను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు 150 సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇప్పటికి భారతవని గుర్తు పెట్టుకుంటుంది అంటే అది కేవలం అయన మన భారత దేశానికి చేసిన కృషి సేవలు అని పేర్కొ న్నారు. అలాగే సర్దార్ పటేల్ గారు 565 సంస్థానాలను ఏకం చేసి భారతదేశం ముక్కలు కాకుండా ఐక్యంగా ఉండేలా కృషి చేశారని పేర్కొ న్నారు. ఆయన సూచించిన అడుగు జాడలు మన యువత పయనించి వికసిత్ భారత్ ఆత్మ నిర్భర్ భారత్ కోసం కృషిచేసి 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగా మి దేశంగా భారతదే శాన్ని నిలపడంలో ప్రతి ఒక్క యువత కృషి చేయాలని పేర్కొ న్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం భారతదేశం కనుక ప్రతి ఒక్క యువత దేశ భవిష్యత్తును తమ భుజస్కందాలపై వేసుకొని దేశభక్తి , మన దేశం మన గర్వం అనే నినాదంతో ప్రజలలో దేశభక్తిని కలిగించాలి అని తెలిపారు. తదుపరి జెండా ఊపి సర్దార్ 150 ఐక్యత ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పలువురిని ఎమ్మెల్యే సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇం చార్జ్, జి. శ్రీనివాసులు, ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎస్ స్మిత, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బి. జీవన్ కుమార్, జయమా రుతి, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సుంకర రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.కృష్ణా నాయక్, యాసిన్ పీర్, ఎన్ సి. సి. ఆఫీసర్ డా.చెన్నారెడ్డి, జనసేవా సొసైటీ అధ్య క్షులు పి. వెంకటేష్, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యు లు అంబరీష్, అధ్యాపకులు, మై భారత్ వాలంటీర్లు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ సి సి కాడెట్స్, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## 6నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం..

›› మొదటి పేజీ తరువాయి

నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చన్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100% పూర్తయ్యేలా చూస్తామన్నారు.



ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిత్యసురభి సాయం

**అనంతపురం విద్య, నవంబర్ 15 :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒక బియ్యం ప్యాకెట్ తోపాటు వాటర్ బాటిల్స్,



బిస్కెట్లు, చాక్లెట్లు, అన్నదానం ఏర్పాటు చేశారు. కోవర్ నగర్ లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ, స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో 34 మంది విద్యార్థులకు చిల్డ్రన్స్ డే ని పురస్కరించుకొని సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యలో విద్యార్థులు రాణిస్తే సకల సౌకర్యాలు తానంతట అవే వస్తాయని తెలిపారు. చిల్డ్రన్స్ డే సంతోషంగా చేసుకోవాలని, అలాగే చదువులో విద్యార్థులు రాణిస్తూ నిత్యం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆశ్రమ నిర్వాహకులు చక్రపాణిని జీవన్ సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు విగ్రామ్, కార్యదర్శులు తాహిల్, అజయ్ ఓంకార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సౌదామణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం వద్ద కార్తీక వనభోజన మహోత్సవం

›› మొదటి పేజీ తరువాయి

మన సాంప్రదాయాలను, సంస్కృతిని విస్మరిస్తున్నారన్నారు. అసలు కార్తీక మాసంలో ఇలాంటి వన మహోత్సవాలు నిర్వహిస్తారని చాలా మంది నేటి తరం వారికి తెలియదన్నారు. అధికారులు ఇలాంటి వాటిని గుర్తు చేస్తూ ఈకార్యక్రమాన్ని నిర్వహించారని.. వారిని ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన గ్రామాల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. మనకున్న ఇబ్బందులన్నీ మర్చిపోతే.. అంతా ఒక చోట చేరి వన భోజనం చేస్తే మానసిక సంతోషం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో చివరిలో ఎమ్మెల్యే పరిటాల సునీతను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



## ఆరోగ్య వంతులుగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** ఆరోగ్యవంతులుగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందరి బాధ్యత అని, అలాగే ఆరోగ్య సూత్రాలు పాటించాలని విద్యార్థినులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సూచించారు. శనివారం పట్టణ సమీపంలోని గట్ల వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ, పాఠశాల, కళాశాల లో స్వచ్ఛ్ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. ఎమ్మెల్యే దాక సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మన ఆరోగ్యం మెరుగు పడుతుందని సూచించారు. రోడ్లపై చెత్తాచెదారం వేయవద్దని, చెత్త బుట్టలో వేయాలన్నారు. వ్యక్తిగతంగా జీవితంలో క్రమశిక్షణ పాటించిన ఆరోగ్యం నిలకడగా సత్య గ్రహాన్ని పాటించాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితం గురించి ఆలోచనతో విద్యనుబోధించాలని. తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రవేశ పెట్టడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, ప్రభుత్వం బడ్జెట్ రూపంలో విద్య వైద్యం కోసం పెద్దపీట వేసి అధికంగా నిధులు కేటాయించిందన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య సూత్రాలు తప్పక పాటించాలని ఎమ్మెల్యే సూచిం చారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాద్దున్నిసా, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, ఎంఈఓ చెన్న కృష్ణ, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు కొలిమి జిలాన్, రంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.






## అయ్యప్ప దేవాలయంలో యథావిధిగా పూజలు చేస్తాం

**అనంతపురం విద్య , నవంబర్ 15 :** అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 17 నుంచి యథావిధిగా పూజలు జరుగుతాయని శ్రీ సాయి సేవా సమాజం ఉపాధ్యక్షుడు గజేంద్ర మోహన్, జాయింట్ సెక్రటరీ బత్తాల కేశవ, కమిటీ సభ్యులు సాకే రామకృష్ణ తెలిపారు. నగరంలోని పాత ఊరు చెరువు కట్టపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అయ్యప్ప స్వామికి కేరళ పద్ధతిలో పూజలు నిర్వహించడం లేదని, అయ్యప్ప స్వామికి వచ్చిన బంగారం కూడా కొద్దిగా కనిపించడం లేదని కేరళకు చెందిన నందకుమార్ ఆరోపించాడన్నారు. అయితే అతను ఆరోపణలు చేసిన కొద్ది రోజుల్లోనే తిరిగి మణికంఠ అటువంటి పనులు చేయలేదని చెప్పడం చాలా విడ్డూరమన్నారు. మణికంఠ కేరళ వారిని పిలుచుకొని వాళ్లను మభ్యపెట్టి నాగలింగారెడ్డిని ప్రెసిడెంట్ చేయాలని చూశారన్నారు. ప్రస్తుతం కోర్టు ఆర్డర్ ఇచ్చిందని అంటున్నారని , కోర్టు మీకు ఒక్కరికే ఆర్డర్ ఎలా ఇస్తుందని , గతంలో ఉన్న కమిటీని కొనసాగించాలని ఇచ్చిందా.. లేక ప్రస్తుతం ఇప్పుడున్న కమిటీని కొనసాగించాలని ఇచ్చిందో చెప్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న కమిటీలో మేమంతా కూడా సభ్యులుగానే ఉన్నామని, మాకు తెలియకుండా గుడిలో పూజలు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. అంతేకాకుండా గుడిలో పని చేస్తున్న పూజారికి కూడా రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో మేమంతా అమౌంటు వేసుకొని ఆ పూజారికి జీతాలు ఇచ్చి గౌరవంగా అతనిని కేరళకు పంపించడం జరిగిందన్నారు. ఇంకా పూజారి కేరళకు బయలుదేరక ముందే మరో పూజారిని మణికంఠ ఏర్పాటు చేశాడని, దీనిని బట్టి మణికంఠకు ఎవరైనా వ్యతిరేకంగా ఏదైనా చేస్తే వారిని గుడి నుంచి పంపించడం, లేదా వారికి ఆశ చూపి తన వైపుకు తిప్పుకుంటున్నారని అన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను సన్మానించిన జనసేన నాయకులు

### కోడికొండ హిల్స్ లో అధికారులు కూటమి నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం చిలమత్తూరు మండలం కోడికొండ హిల్స్ లో అధికారులు, కూటమి నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాక సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా చిలమత్తూరు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువతో సత్కరించడం జరిగింది. అలాగే జనసేన నాయకులు మండల పరిధిలోని చిలమత్తూరు గ్రామ పంచాయతీ లో చెత్త కేంద్రం ఏర్పాటు కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రం కావడంతో అధికంగా చెత్త పెరుగుతుంది.. దీనిని దంపు చేయడానికి చెత్త కేంద్రం లేకపోవడంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యం నన్నగిల్లుతుందని, స్థలము మంజూరు కొరకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ను కోరారు. చిలమత్తూరు మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్నారు. సబ్ రిజిస్టర్ భవన నిర్మాణం కొరకు స్థలం,



నిధులు మంజూరు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందేలా చూడాలని అలాగే ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న ముఖ్య శాఖల అధికారులు ఇన్చార్జులు కావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. రెగ్యులర్ అధికారులను చిలమత్తూరు మండలానికి నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మండల అధ్యక్షులు చిన్న ప్రవీణ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, మండల నాయకులు లక్ష్మణమూర్తి, ఆంజనేయులు, వెంకటాద్రి, జగదీష్, మనోహర్, శంకరప్ప, శివకుమార్, వెంకటేశులు, రామంజి, అశోక్, రంగ, తదితరులు పాల్గొన్నారు

# సివిల్ సర్వీసెస్ ఉచితశిక్షణకు బీసీ్స,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొఠారి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సివిల్ సర్వీసెస్ (పిలిమనరీ, మెయిన్స్ పరీక్షలకు ) ఉచిత శిక్షణ కోసం జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బు కొఠారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఈనెల 17 నుండి 25వ వరకు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించి, డిసెంబర్ 5వ తేదీన స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత, మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి విజయవాడలో శిక్షణ ఇవ్వబడునని, రిజర్వేషన్లు ఆధారంగా బీసీలను 66శాతం, ఎస్సీ 20 శాతం, ఎస్టీలకు 14శాతం అభ్యర్థుల ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో శిక్షణ ఇవ్వన్నట్లు సంచాలకులు తెలిపారు. సివిల్స్ ప్రిలిమనరీ,మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్కు , 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ధరఖాస్తులను స్థానిక పెన్నార్ భవన్ సమీపంలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో నిర్ణీత తేదీలల్లో అందచేయాలని సంచాలకులు కుష్బు కొఠారి తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయంలో లేదా సెల్ ఫోన్ నెం. 9550250770లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## నూతన ఎంపీడీవోగా రామ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా రామకుమార్ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రొద్దం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై తనకల్లు మండలానికి వచ్చినట్లు తెలిపారు.బాధ్యతల స్వీకరణ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి సిబ్బంది రామ కుమార్‌కు స్వాగతం పలుకుతూ శుభా కాంక్షలు తెలిపారు. ఎంపీడీవో రామ కుమార్ మాట్లాడుతూ ప్రజా సేవలో పారద ర్శకత, సమర్థత, వేగవంతమైన సేవలందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని పేదవర్గాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరేలా కృషి చేస్తానని తెలిపారు.మండలంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, సిబ్బందికి సూచించారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీల పురోగతి, శానిటేషన్, పథకాల అమలు వంటి అంశాల్లో మరింత బలోపేతంగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. మండల అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు, పంచాయతీ కార్యద ర్శులు, ప్రజాప్ర తినిధులు, గ్రామ పెద్దలందరూ సహకరించాలంటూ ఆయన కోరారు. తనకల్లు మండలాన్ని అభివృద్ధి పరచడంలో తానూ, తన సిబ్బందీ ఎల్లప్పుడూ అంకిత భావంతో పనిచేస్తా మని తెలిపారు.

## కక్కలపల్లి గ్రామ సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీలోని సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికులు సచివాలయం ఆవరణ పరిషరాలను, కార్యాలయం లోపల శుభ్రం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పంచాయతీలో నిర్వహిస్తున్నామని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పంచాయతీ రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు పారిశుద్య కార్మికులతో తొలగిస్తున్నామని..పంచాయతీని పరిశుభ్రంగా ఉంచేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గార్లదిన్నె కిష్ట, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న కేంద్ర మంత్రి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శ్రీ సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ.సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ కు కేంద్ర మంత్రివర్యులు చేరుకున్నారు. శాంతి భవన్ వద్ద ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్,కేంద్ర మంత్రి కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్య సాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూపాల్గొనికార్యక్రమాలను విజయవంతం చేయాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా సమాజంలోని ప్రజలందరూసామాజిక బాధ్యతగా గుర్తించి పారిశుద్ధ్య పనులపైప్రత్యేకశ్రద్ధతీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవంగా భావించి ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత వాతావరణం ద్వారా ఆరోగ్యకర జీవనంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మన ఆంధ్ర ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా తమ వంతు కృషి చేయాలంటూ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో నేమ కల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం కార్తీకమాసం సందర్భంగా పూల రథోత్సవం నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. జిల్లా నల్ల మూలల నుంచే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకుడు తీర్థప్రసాదాలు అందజేశారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, వెండి కవచలంకరణ, మహా నివేదము, మహా పుష్పాలంకరణ తదితర ప్రత్యేక విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ నరసింహారెడ్డి, ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చక సమైక్య మండల సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు..

## అక్రమ లేఔట్ లపై కఠిన చర్యలు తీసుకుంటాం ..ఎంపీడీవో



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి, మొటుకుపల్లి, ముత్యాలచెరువు గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ లేఔట్లు వేస్తున్నారని తెలియజేయడంతో కదిరి ఎంపీడీవో పోలప్ప కుమ్మరవాండ్లపల్లి గ్రామ పంచాయతీలోని సున్నపుగుట్ట తండా గ్రామంలో అనుమతులు లేకుండా వేసిన ప్లాట్స్ పరిశీలించారు. వెంటనే ఇక్కడ నాటిన పునాదిరాళ్ళని తొలగించాలని పంచాయతీ సెక్రటరీకి ఆదేశించారు. గ్రామ పంచాయతీ అనుమతి లేనిది ఎవరూ లేఔట్స్ వేయకూడదని తెలియజేయడం జరిగింది. ప్రజలు కూడా ఇది గమనించి అక్రమ లేఅవుట్లు ల వేసినా వాటిని ఎవరు కొనడం, అమ్మడం చట్టవిద్దమని, అందుకు వారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అక్రమ లేఔట్ లని రిజిస్ట్రేషన్ కూడా చేయకూడదని రిజిస్ట్రేషన్ ఆఫీసు కి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో పోలప్ప, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, సర్వేయర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి నరసింహ స్వామి ప్రాకారోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రాకారోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సీఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, దేవాలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదనంతరం లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వమే

- ఇమామ్, మౌజన్లకు వేతనాలు చెల్లింపు
- ధర్మవరం నియోజకవర్గంలో 58మసీదులకు 1కోటి 4లక్షలు మంజూరు



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:ముస్లిం, మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్ లకు వేతనాలు చెల్లింపుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకే సారి 2వ విడుతలో 90కోట్లు విడుదల చేసిన సందర్భంగా ముస్లిం, మైనార్టీలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు మసీదులకు సంబంధించిన ఇమామ్ లు, మౌజన్ లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఇమామ్ కు 10వేలు, మౌజన్ కు 5వేలు చెప్పున ఒక్కొక్క మజీద్ కి 15వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో 12 నెలలకు ఒక్క మసీదుకు లక్షా 80వేలు చొప్పున.. ధర్మవరం పట్టణంలోని 32 మసీదులకు 57లక్షల 60వేలు అందింది. నియోజకవర్గంలో ఉన్న 58 మసీదులకు గాను కోటి 4లక్షల రూపాయలు అందింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో తొలి విడుతలో ఇమామ్, మౌజన్లకు 45కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే మాట నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ విడుతలో 90కోట్లు విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూసిందన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. ప్రజల సంక్షేమానికి ఏమాత్రం లోటు చేయడం లేదన్నారు.

**పరిటాల శ్రీరామ్ ను కలిసిన దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్.** దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్ పరిటాల శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇటీవల కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీరామ్ ను కలిశారు. ధర్మవరం నియోజకవర్గ సమస్యలపై ఇద్దరు మధ్య చర్చ సాగింది. దూదేకుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారని.. అలాంటి వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చూడాలన్నారు. దూదేకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు సుధాకర్, నాగూర్ హుస్సేన్, గవ్వల నారాయణస్వామి, మార్కెట్ రహీమ్, మహబూబ్ బాషా, రవూఫ్, ఆజాద్, రాళ్లపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పియూష్ గోయల్‌కు జియం శేఖర్ ఘన స్వాగతం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ కు జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ ఘన స్వాగతం పలికారు.

## ప్రజల ఆకలి తీర్చడమే అన్నదానం



**నార్పల మేజర్ న్యూస్** నార్పల మండలపరిధిలోని నడిమిదొడ్డి గ్రామం లో నుంచి గడ్డంనాగేపల్లికి వెళ్లే రహదారిలో కొండమీద వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో కార్తిక మాసంలో నాలుగవ శనివారం శుభసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదంలో స్వీకరించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో దీపోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శనివారం పురస్కరించుకొని భక్తులు పాల్గొని ఆలయంలో, ఆలయ ప్రాంగణాలో దీపాలు వెలిగించి కనులు పండుగగా దీపోత్సవం నిర్వహించారు. ఈ దీపోత్సవం కాంతిలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత, మరియు శ్రీ ఆంజనేయ స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## గోరంట్ల మండలం అభివృద్ధికి రూ.2 కోట్ల 83 లక్షలు నిధులు మంజూరు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోరంట్ల మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చొరవతో మండలం అభివృద్ధి కోసం రూ. 2కోట్ల 83లక్షలు మంజూరు చేసినట్లు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీల కుటుంబ సభ్యులకు గోరంట్ల మండల ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి16నెలలు కాలంలోనే గోరంట్ల మండలానికి (ఎన్ఆర్ ఈజీఎస్) క్రింద రూ.రెండు కోట్ల ఎనభై మూడు లక్షల రూపాయల నిధులు రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ గోరంట్ల మండలానికి నిధులు తీసుకొచ్చారన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను కాపాడుకుందాం

-ఎంపీడీవో వి జయరాములు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గుమ్మ గట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రత్యేకంగా గుమ్మగట్ట మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత స్వచ్ఛత అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మానవహారం ఏర్పాటు చేసి శుభ్రత ప్రాధాన్యతను వివరించిన అధికారులు సచివాలయ సిబ్బంది. పారిశుద్ధ కార్మికులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుతం బ్యాక్టీరియా, వైరస్, ఫంగ్స్ లు పెరిగిపోయి అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జయరాములు సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అనేది వర్షాకాల జాగ్రత్తలలో ప్రధానమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ధనుంజయ జూనియర్ సహాయకులు రాజసింహ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, పంచాయతి కార్యదర్శి రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగరాజు డిజిటల్ అసిస్టెంట్ రుషివేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, వి.ఆర్.ఓ మల్లికార్జున్, ,ఏ.ఎన్.ఎం లక్ష్మీ, సచివాలయ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి ఆశ వర్కర్లు కామాక్షి, మంజులమ్మ, చంద్రకళ,విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్యోతి హై స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



బత్తలపల్లి మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీ జ్యోతి హై స్కూల్ నందు బాలల దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికిపాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా, తొలుత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. .కొంతమంది విద్యార్థులు నెహ్రూ వేషధారణలో అలంకరించుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వ్యాసరచన, చిన్నారులకు క్రీడ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బహుమతులను పాఠశాల విద్యార్థి జంపుల పార్థు నందన్ తల్లి స్వరూప స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ పెద్దిరాజు, అనిల్ వెంకటపతి, శంకరయ్య, ధర్మ, తేజ గౌడు, మారేష్, రఫీ, పరశురాం, లక్ష్మి, ధనలక్ష్మి, సువర్ణ, గీత, పర్వీన, వీణ, భార్గవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్** జ్ఞానమే ప్రపంచాన్ని నడిపించే శక్తి అని చెప్పబడే ఈ కాలంలో పుస్తకాల ప్రాధాన్యతను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజు కార్యక్రమాలు భాగంగా తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, గ్రామ ప్రజలు మంచి సంఖ్యలో పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలిపింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జెడ్.పి.హెచ్. పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రమణ నాయక్ ,నారాయణ స్వామి నాయక్ ప్రదర్శనలోని పుస్తకాల్ని పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహిం చారు .గ్రంథాలయాధికారి శీనా నాయక్ మాట్లాడుతూ, శాఖ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తక సంపద, పత్రికలు, పత్రికా సంచికలు, సూచికలు విద్యార్థులకు, పాఠకులకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.జెడ్.పి.హెచ్. పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆసక్తిగా పుస్తకాలను పరిశీలించి, గ్రంథాలయాధికారి వివరణను శ్రద్ధగా విన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అధికారి హెచ్ నాగరాజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకము ఒక మంచి నేస్తమని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం అనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిచే సాధనమే పుస్తకం అని అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు, కవితలు కథల పుస్తకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం



**రాప్తాడు మేజర్ న్యూస్ :**త్వరలో రాప్తాడు లో నూతన వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం అని మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయపాటి సుధాకర్ , వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట అన్నారు . శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్లు సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మార్కెట్ యార్డ్ ను త్వరగా ఏర్పాటు చేసుకుని రైతులందరికీ అందుబాటులో ఉంటూ గిట్టుబాటు ధర వచ్చేలా మార్కెట్ యార్డ్ కమిటీ మెంబర్లు కృషి చేస్తామని తెలిపారు భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు సెక్రటరీ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# నాగరిక సమాజంలో అనాగరిక చర్యలు తగవు

ఎంపీపీ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నాగరిక సమాజంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి, శాంతి సామరస్యాలకు సహకరించాల్సి ఉండగా గత అనాగరిక ఫ్యాక్షన్ సంస్కృతి తరహాలో రెచ్చగొట్టడం, బెదిరించడం వంటి విధానాలకు పాల్పడడం అనాగరికమని, ఆ విధానాలు విడనాడాలని ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ తెలిపారు. సుమారు రెండు సంవత్సరాల కూటమి పాలనలో ధర్మవరం నియోజకవర్గం గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అభివృద్ధి సాధించిందని, అభివృద్ధి సంక్షేమం, నియోజకవర్గం శాంతి సామర స్యాలతో ఉండడం చూసి ఓర్వలేక మాజీ శాసనసభ్యులు అసత్య ప్రచారాలు, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు, జాతీయ స్థాయి నాయకుడు కూటమి ప్రభుత్వంలో కీలక మైన మంత్రిగా గుర్తింపు పొందిన సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నారని, వారి తరహాలో కక్ష సాధింపు చర్యలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడక నియోజకవర్గం సమగ్ర అభివృ ద్ధికి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ నియోజక వర్గంలో ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని తద్వారా భవిష్యత్తులో తమకు రాజకీయ జీవితం ఉండదనే భయంతో అసత్య ప్రచారాలకు దిగుతున్నారని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల వారితో పాటు వైకాపా నాయకులు సైతం ప్రశాంత జీవనం సాగిస్తున్నారని శాంతి సామరస్యంతో ఉన్న నియోజకవర్గంలో అశాంతి పెంపొందించడానికి, మాజీ శాసన సభ్యులు బెదిరింపు లకు దిగుతున్నా రన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 3. ఓ చూపిస్తామని అధికారులను ప్రజలను బెదిరిస్తూ తన అనుచరులను రెచ్చగొడుతున్నారన్నారు. ఆ మాయలో పడి అమాయకులు రెచ్చిపోయిన భవిష్యత్తు కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు. వారు అధికారంలో ఉన్న సమయంలో తాము వారితో పాటు



ఉన్నా నష్టపోవడం జరిగిందన్నారు. కొందరు మాత్రమే లాభపడడం జరుగుతుందని అన్నారు. అమాయ కులైన ప్రజలు, ఆ పార్టీ సామాన్య కార్యకర్తలు విజ్ఞతతో మెలగాలన్నారు. నియోజకవర్గ శాసన సభ్యుడిగా రాష్ట్ర మంత్రిగా సత్య కుమార్ యాదవ్ ప్రజా సంక్షేమానికి అభివృ ద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ లక్షలాది రూపాయలు వైద్యానికి ఖర్చు చేయలేక ఇబ్బంది పడుతున్న వందలాది నిరుపేదలకు ఉచితంగా మోకాళ్ళ శస్త్ర చికిత్సలు చేయించారని, భవిష్యత్ తరాలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, నిరుద్యోగులకు ఐఏఎస్ఐ, పీఎస్ వంటి ఉన్నత పదవులు పొందడానికి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. చేనేత సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి కోసం చేనేత క్లస్టర్ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి నేడు జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కోరుకునే ఆలోచన ఉన్న తమకు సలహాలు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. అనంతరం నరేంద్ర మోడీ నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా చేపడుతున్న అభి వృద్ధి సంక్షేమ పథకా లు, దేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలపడానికి చేస్తున్న కృషిని గుర్తించిన బీహార్ ప్రజలు డబల్ ఇంజన్ కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజారిటీ అందించి కూటమి చేపడుతున్న పాలనకు తమ సంఘీభావం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, ఫణీంద్ర గౌడ్, ప్రసాద్, బీజేవై ఎం కార్యదర్శి కుల్లాయప్ప, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లలలో నిమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

## డి.యం.ఎచ్.ఓ.డా.ఈ బి దేవి.

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 15:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ ఇ బి దేవి డి యం ఎచ్ ఓ ఆధ్వర్యంలో" ప్రపంచ నిమోనియా దినోత్సవం " గోడ పత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ నిమోనియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రపంచ నిమోనియా నివారణ మరియు అవగాహన కార్యక్రమాన్ని 12, నవంబర్,2025, నుంచి 2, ఫిబ్రవరి, 2026, కొరకు నిర్వహించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లు ఇంటింటా సర్వే జరిపి చిన్నపిల్లల యందు నిమోనియా లక్షణాలను గుర్తించి వారికి తగు చికిత్సలు అందించాలని అలాగే నిమోనియా వల్ల ఊపిరి తిత్తులలో కలుగు అనర్థాలను ముఖ్యంగా చిన్న పిల్లలలో మరి ప్రమాద కరంగా ఉంటుదని అందువల్ల చిన్న పిల్లలలో వ్యాధి




లక్షణాలు ను గుర్తించిన వెంటనే దగ్గరిలోని పి ఎచ్ సి లేదా అర్బన్ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ ను కాని సంప్రదించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు మరియు సూపర్వైజర్లు, పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డిపి ఎం ఓ, గిరిజ మనోహర్ ఏవో, డెమో నాగరాజు, హెచ్ ఇ ఇ ఒ, త్యాగరాజు, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, కిషోర్ కుమార్, ఎన్ హెచ్ ఎం,, డి ఎస్ వి రాజు, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ లు, పాల్గొన్నారు,

# బంగారు మాయంపై గుట్టుగా విచారణ

**- హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఖాతాదారులతో క్లస్టర్ ఇంచార్జ్ రామారావు సమావేశం**

**- బంగారు చేతికి వస్తుందో లేదోనని.. ఖాతాదారుల ఆందోళన**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రాంనగర్ 80 ఫీట్ రోడ్డులోని . హెచ్డిఎఫ్సి బ్యాంకులో రెండు కిలోల బంగారు మాయంపై... గుట్టుగా విచారణ సాగుతూ ఉండడంపై.. అనేక అనుమానాలు... ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శనివారం కూడా బ్యాంకు కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ రామారావు దాదాపు 40 మంది ఖాతాదారులతో గుట్టుగా మాట్లాడారు. ఈ విచారణలో ఖాతాదారులు తాము కష్టపడి.. సంపాదించిన డబ్బుతో.. బంగారు కొనుగోలు చేసి బ్యాంకులో.. తాకట్టు పెడితే.. ఇక్కడ.. బ్యాంక్ అధికారులు.. ఏం చేశారో... అర్థం కావడం లేదని.. మా బంగారు మాకు చేతికొస్తుందో లేదోనని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నెలలు తరబడి బ్యాంకు చుట్టూ తిరుగుతున్న.. సరైన సమాధానం . రాకపోవడంతో.. ఏం జరుగుతుందని భయాందోళన నెలకొందని తెలిపారు. అయితే ఒక్కొక్కరు ఖాతాదారులు బ్యాంకులో లాకర్లో పెట్టిన బంగారంకు.. సొమ్ము కట్టి వినిపించుకొని పోతున్నారు. క్లస్టర్ ఇంచార్జ్ రామారావు మాట్లాడుతూ బ్యాంకులో తాకట్టు పెట్టిన మొత్తంలో ఇంకా ఆరు కేసులు ... ట్రేస్ అవుట్



కావడం లేదని, ఇక్కడ గోల్డ్ మేనేజర్ సతీష్ బ్యాంకులో ఉన్న బంగారం అంతా కీర్తన ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి వెళ్ళాడన్నారు. హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఉన్నతాధికారులు కూడా .. కీర్తన ఫైనాన్స్ వారితో సంప్రదింపులు జరుపుతున్నారని, మరో 10 రోజులలో సమస్య పరిష్కారం చూపిస్తామని.. ఖాతాదారులతో క్లస్టర్ ఇంచార్జి రామారావు తెలిపారు. ఇప్పటికే బ్యాంకు పరువు.. పోతుందని సోమవారం నుండి బ్యాంకు ఓపెన్ చేసేలా సహకరించాలని ఖాతాదారులను ఆయన కోరారు.బాధితులు స్పందించి తాము పది రోజులు కాకపోతే.. రెండు మూడు నెలలు ఇంకా నాలుగు నెలలైనా సమయం ఇస్తామని, అంతవరకు మాకు ఏదైనా రసీదు ఇవ్వాలని క్లస్టర్ ఇంచార్జ్ ను ఖాతాదారులు కోరారు. దీనిపై క్లస్టర్ ఇంచార్జి మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం మాయంపై కేసు కోర్టులో జరుగుతోందని.. అలా రసీదులు ఇవ్వడానికి లేదని తెలిపారు. ఇక్కడ హెచ్డిఎఫ్సి బ్యాంకుకు హైదరాబాదు, బెంగళూరు ,ముంబై నగరాల నుంచి ప్రత్యేక సభ్యులు వచ్చి విచారణ జరుపుతున్నారని,త్వరలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. బ్యాంకు కార్యకలాపాలు యధావిధిగా కొనసాగేలా... ఖాతాదారులందరూ సహకరించాలని.. క్లస్టర్ ఇంచార్జ్ రామారావు కోరారు.




# లక్ష్మీ నారసింహుడి దర్శనానికి తరలి వచ్చిన భక్తులు

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమతి కాతే లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం కర్ణాటక ప్రాంతం నుంచి శనివారం అధి క సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శిం చుకోవ డం జరిగింది. స్వామి వారి ఆలయం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లు సైతం నిండిపోయాయి. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారి దర్శించుకున్నారు. అలాగే స్వామివారి ఇలవేల్పులు కళ్యాణ కట్టలో తలని సమర్పించారు. ఆలయ అధికారులు నిత్య అన్నదాన సత్రం నందు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# గృహప్రవేశ కార్యక్ర మంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకట్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆహ్వా నం మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి



విచ్చేశారు. మాజీ ఎమ్మెల్యేకి పోరెడ్డి వెంకట్రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దుశ్యాలవలతో సన్మానించారు. నూతన గృహ నిర్వాహకులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాం క్షలు తెలిపారు. ప్రత్యేక పూజలు పాల్గొన్న అనంతరం నూతన గృహాన్ని పరిశీలించి వారి ఆదిత్యాన్ని స్వీక రించారు. అనంతరం యువ నాయకులు రాజు నాయుడు ఆహ్వానం మేరకు వారి నివాసంకు వెల్లి తేనేటి విందును స్వీకరిం చారు. ఎంపీపీ రమణారెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ జయచంద్ర రెడ్డి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి నాయుడు, గోవింద్ రెడ్డి, దామవాండ్లపల్లి శీన, పాస్టర్ జాషువా, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన జవహర్ సురేంద్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో సీనియర్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న జవహర్ సురేంద్ర. ఆన్ రీప్లేస్మెంట్ ఫర్ నెట్వర్క్ సిస్టం సబ్జెక్టుపై




పీహెచ్డీ చేశారు. ఈ క్రమంలో కర్నూలు యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎం ఇ ఓ, డి వై ఎంపీడీవో

గుడిబండ మేజర్ న్యూస్: శనివారం సూర్య దినపత్రికలో వెలువడిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ పై చర్యలు తీసుకోండి అనే కథనానికి స్పందించిన మండల విద్యాధికారి మరియు డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, గుడిబండ జూనియర్ కళాశాలకు వెళ్లి శనివారం మధ్యాహ్నం



సూర్య ఎఫెక్ట్

భోజనాన్ని పరిశీలించారు. శుక్రవారం కళాశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నంలో పురుగులు ఉంటాయని ఏజెన్సీ వారు సక్రమంగా భోజనాలు పెట్టడం లేదని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోనూ, మండల పరిషత్ కార్యాలయంలోనూ కళాశాల విద్యార్థులు వినతి పత్రాన్ని సమర్పించడం తెలిసిందే. ఈ విషయమై మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారిని మందలించి మునుముందు ఇలాంటి పొరపాటు లేకుండా విద్యార్థులకు మంచి భోజనం అందించాలని సూచించడం జరిగింది. లేనిపక్షంలో డిసెంబర్ నెల నుండి కొత్తవారిని ఎంపిక చేసి పాత ఏజెన్సీ వారిని తొలగించడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## విద్యుద్దీపాలంకరణలో
# పుట్టపర్తి

**పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న అలంకరణ**
**- అడుగడుగున పుట్టి పడుతున్న ఆధ్యాత్మికం**
**-భక్తుల సౌకర్యార్థం అనేక సదుపాయాలు**
**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిత్రావతి పార్కు**
**- రంగురంగుల అలంకరణలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి**
**- కనువిందు చేస్తున్న ఆధ్యాత్మిక కేంద్రం**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో. సత్య సాయి బాబా శతజయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి విద్యుదీలంకరణలో కళకళలాడుతోంది. ఎప్పుడూ ఎన్నడూ లేని విధంగా పుట్టపర్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పట్టణం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల మేర సత్య సాయి బాబా ఆర్చులు, వివిధ అలంకరణలు, అటు భక్తులు ఇటు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

**మిరుమిట్లు గొలిపే లా పుట్టపర్తికి నూతన శోభ....**

ప్రసిద్ధిగాంచిన శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చూపరులను విశేషంగా ఆకట్టుకునెలా చేస్తోంది. మూడు రంగుల తో కనిపిస్తూ రాత్రిపూట సాయి భక్తులను కట్టిపడేస్తోంది. ఆసుపత్రికి విద్యుదీలంకరణ చేయడంతో ఒక్కో



నిమిషానికి ఒక్కో కలర్ కనిపిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేస్తోంది. చిత్రావతి నది ఒడ్డున జోయాలుకాస్ ఆర్థిక సహాయంతో నిర్మించిన శ్రీ సత్య సాయి చిన్న పిల్లల పార్కు పట్టణానికి నూతన శోభను తీసుకొచ్చింది. ఈ పార్కులో చిన్న పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా పెద్దల కోసం వాకింగ్ కోసం ట్రాక్ ఇంకా వాటర్ లేజర్స్ రిసార్ట్స్ తరహాలో కూర్చునేందుకు ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణమంతా కనిపించే విధంగా ఆకాశంలో బెలూన్ ఏర్పాటు చేశారు.

**ప్రశాంతి నిలయంలో....**

భక్తులు ప్రశాంతి నిలయం లోకి వెళ్ళగానే ఎక్కడ లేని ప్రశాంతత కనిపిస్తుంది. సత్య సాయి బాబా శతజయంతోత్సవాలను పురస్కరించుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ప్రత్యేక అలంకరణ, సరికొత్త తరహాలో ఏర్పాటు చేసిన విద్యుదీలంకరణ, కనువిందు చేసే విధంగా ఆర్చులు భక్తులను కనువిందు చేస్తోంది.

**నూతన రోడ్లు ఏర్పాటు...**

చిత్రావతి నది ప్రాంతంతో పాటు వెస్టిగేట్ గణేశ సర్కిల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు అలాగే రింగురోడ్డు తో పాటు పలు ప్రాంతాలలో దాదాపు అన్ని రోడ్లు కూడా మరమ్మత్తు చేయడంతో రోడ్లన్నీ కొత్తదనంతో నిండిపోయాయి. బాబా శతజయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి సరికొత్త శోభతో కనిపించడం పట్ల అటు భక్తులు వీటి పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## పరిసరాల
# శుభ్రతే ఆరోగ్య భద్రత

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ శ్రీ**
**మెడికల్ కళాశాలలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర**



**అనంతపురం, మేజర్ న్యూస్,** ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలలో పరిశీలన పరిశుభ్రత బహిరంగ మలవిసర్జన నివారణ అనే అంశాలపై వైద్య విద్యార్థులకు, శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శుభ్రత శరీరానికి కాదు పరిసరాలకు కూడా ఉన్నప్పుడే మన అందరి ఆరోగ్యం బాగుంటుందని, అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై దృష్టి సారించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ ప్రతిరోజు మన పరిసరాలు పరిశుభ్రత కోసం పది నిమిషాలు కేటాయించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తెలుగు మధు మాట్లాడుతూ మనం మాత్రమే ఆరోగ్యంగా ఉండడం కాదు, మన పరిసరాలను కూడా ఆరోగ్యంగా ఉంచినప్పుడే వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయని, రోగాన్ని నయం చేయడం కంటే అది రాకుండా చూసుకోవడం ఉత్తమమని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర నోడల్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో క్రమం తప్పకుండా స్వర్ణంద్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మన సమాజాన్ని తయారు చేయడంలో వైద్యుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డాక్టర్ భవాని, డాక్టర్ నరేంద్రనాయక్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ నీరజ, డాక్టర్ కుష్బూ, డాక్టర్ రియాజ్, డాక్టర్ నవాజ్, డాక్టర్ పునర్జీవన్ కుమార్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు, 2024,2025 బ్యాచ్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

**నష్టపోతున్న మొక్కజొన్న రైతులు-అంతంత మాత్రమే దిగుబడి**
**క్వింటాల్ ధర రూ.1700లు మాత్రమే**
**ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కొనాలి**
**- రైతుల డిమాండ్**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో బోరు బావులు కింద మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. గత నెల రోజుల నుండి రైతులు మొక్కజొన్నను పంట కోతలు పూర్తయి పంట చేతికి వచ్చిందని, కానీ రెండు నెలల కిందట మొక్కజొన్న క్వింటాలు రూ.2300లు పలికిన ధర, ఇప్పుడు వ్యాపారస్తులు కుమ్మక్కై క్వింటాలు కేవలం 1700 రూపాయలు మాత్రమే అడుగుతున్నారని, పంట దిగుబడి కూడా తక్కువ ఉందని, గతంలో 30 నుంచి 35 క్వింటాల్ వరకు దిగుబడి వచ్చేదని కానీ తుఫాను వల్ల, వర్షాలు వల్ల ఎకరాకు దిగుబడి 20 నుంచి 25 క్వింటాల్లోపే వచ్చిందని అవి అమ్మడానికి పోతే వ్యాపారస్తులు తక్కువ ధరకు అడుగుతున్నారని, ఎలా అమ్మాలి, ఎలా అప్పులు తీర్చాలని, రైతులు మదన పడుతున్నామని, కావున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరతో క్వింటాల్ రూ.2400లతో మొక్కజొన్నలను కొనాలని, లేదంటే రైతులు నష్టాలు ఎదుర్కొంటారని రైతులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ మద్దతు ధరతో మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని రైతులు అధికారులు వేడుకుంటున్నారు.

## సత్యసాయి అందించిన
# సేవలు వెలకట్టలేనివి..

**వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్.**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – ప్రపంచ మానవాళికి శ్రీ సత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్నటువంటి సేవలు వెలకట్టలేనివని భారత ప్రభుత్వ వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం ప్రశాంతి నిలయంలో మంత్రి పీయూష్ గోయల్ సాయంత్రం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం ప్రశాంత్ నిలయంలోని సాయికుల్వంత్ సభ మందిరంలో మంత్రి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను 2016లో మొదటిసారి ప్రశాంతి నిలయాన్ని సందర్శించినప్పుడు పొందిన ఆ దివ్యానుభూతి తిరిగి ఈరోజు సత్యసాయి ప్రశాంతి నిలయంలో అడుగుపెట్టగానే కలిగిందన్నారు శ్రీ సత్యసాయి బాబా పవిత్ర సంకల్పాన్ని మరియు సేవా కార్యక్రమాలను సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రపంచవ్యాప్తంగా నన్ను దిశల వ్యాప్తి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు.శ్రీ సత్యసాయి బాబా వారు ప్రతి హృదయంలో నాటిన విశ్వమానవీయ విలువల అయినటువంటి "అందర్నీ ప్రేమించండి, అందరికి సేవ చేయండి" మరియు "ఎప్పుడూ సహాయపడండి,



ఎవర్నీ బాధపెట్టకండి" లాంటి సూక్తులు ఎప్పటికీ ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోతాయని స్మరించుకున్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో భాగస్వామిగా రావడం చాలా ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో పుట్టపర్తిని మరింత తరచుగా సందర్శించేందుకు అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటానని ఆయన తెలిపారు. సేవాదళం, వాలంటీర్లు, భక్తులు మరియు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న అంకితభావ సేవను ఆయన అభినందించారు. భగవాన్ ప్రేమ మరియు నిస్వార్థ సేవ సందేశాన్ని ప్రపంచమంతట వ్యాప్తి చేయడంలో ప్రశాంతి నిలయంలో జరుగుతున్న విశేష సేవను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమం అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ఫస్ట్ ఆర్జె రత్నాకర్ కేంద్రమంత్రి గోయల్ ను సత్యసాయి చిత్ర పటంతో సన్మానించారు

# దమ్ముంటే అవినీతిని నిరూపించండి

- మీ భూ దందాలు కబ్జాలనుబయట పెట్ట బోతున్నాం
- 30 రోజుల్లో కేతిరెడ్డి రాజకీయ గ్రాఫ్ ను.జీరో చేశాం
- కొత్త బిచ్చగాళ్లతో వైసిపి రాజకీయాలు నడవవు
- సత్య కుమార్ ను విమర్శించే స్థాయి మీకు ఎవరికి లేదు
- బిజెపి స్ట్రాంగ్ కౌంటర్



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పై వైయస్సార్సీపి నాయకులు చేసిన అసత్య, దారితప్పించిన, అనుచిత వ్యాఖ్యలను ధర్మవరం బీజేపీ నాయకులు శనివారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, రమేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ, నారప్ప, వరలక్ష్మి, తదితరులు మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ గాని, హరీష్ బాబు గాని అవినీతి జీవితంలో చేయని నాయకులు, వారిపై ఆరోపణలు చేస్తే దానికి ఆధారాలు చూపే దమ్ము వైసీపీ నాయకులకు ఉంటే నిరూపించాలన్నారు. నిరూపిస్తే వారే ప్రజల ముందు నిలబడి బేషరతుగా క్షమాపణ చెప్పి గుండు గీయించుకుంటామని, లేదంటే వైసీపీ చేసిన ఆరోపణలకు వారు ఎదుర్కొవాల్సిన పరిణామాలు తీవ్రమై ఉంటాయని హెచ్చరించారు. వైసీపీలో కొత్త బిచ్చగాళ్లుగా చేరిన కొందరు నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులపై చేయి దాటేలా మాట్లాడితే ఇక భరించేది లేదని వారు స్పష్టం చేశారు.

చందమూరి నారాయణరెడ్డి ఒక మగ్గంతో, రోజూ బతుకుదెరువు చూసుకునే స్థితి నుంచి అకస్మాత్తుగా కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో ధర్మవరం ప్రజలకు తెలియదనుకుంటున్నావా? నీవు కట్టిన పెద్ద భవంతి కబ్జా భూమి కాదా? మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో ప్రజలను బెదిరించి తక్కువ ధరల్లో భూములు దోచుకున్న నీ భూ దందాలు ప్రజలకు తెలియవా? బత్తలపల్లి ఆర్‌డిటి ఆస్పత్రి పరిసరాల్లో, పోతుకుంట ప్రాంతంలో జరిగిన అక్రమాలకు నీవే కేంద్రబిందువు అన్న సంగతి బయటకి రాకుండా చూసుకో అంటూ వారు గట్టి హెచ్చరిక జారీ చేశారు. మీకు దమ్ముంటే మంత్రి సత్య కుమార్ యాదవ్, హరీష్ బాబులు ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా సరే అవినీతి చేస్తున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు.మరో పిచ్చోడు ఉన్నాడు వాన్ని పిచ్చి శీనా అనే పిలుస్తుంటారు తాగిన మద్యం మత్తులో మంత్రి సత్యకుమార్, హరీష్ బాబులపై బూతులు, పిచ్చికూతలు కూస్తున్న వారి పరిస్థితి త్వరలో చెప్పుల హారం వేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులను వీడు వాడు అని సంబోధిస్తే ప్రజలే గుడ్డలూడదీసి చెప్పులతో కొట్టే స్థితి వస్తుందని వారు హెచ్చరించారు. ఒక గల్లీ నాయకుడు వెంట గల్లీ కార్యకర్తలు తప్ప మరెవరు ఉండరని, అలాంటి వాళ్లు రాష్ట్ర రాజకీయాలు, మంత్రులను ఎవరూ అనవసరంగా దూషించవద్దని బీజేపీ నేతలు పేర్కొన్నారు. మహిళలపై వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతున్న ఘాతుక భాషపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మీ ఇంట్లో కూడా ఆడబిడ్డలు ఉన్నారు, అది గుర్తు పెట్టుకొని మాట్లాడితే మీకే మంచిదని హెచ్చరించారు. పుట్టుక గురించి మీ అమ్మని అడిగితేనే మహిళల విలువ అర్థమవుతుందని వారు స్పష్టం చేశారు.

మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో పనిచేస్తున్న ఎన్డీఏ కూటమి ధర్మవరం నుండి అవినీతి, గూండాగిరి, బెదిరింపుల రాజకీయం పూర్తిగా జీరో చేయడమే 3.0 లక్ష్యం అని, 30 రోజుల్లోనే సత్యకుమార్ యాదవ్ ఇక్కడ కేతిరెడ్డి రాజకీయ చక్రాన్ని తిప్పేసిన విషయం ప్రజలందరికీ తెలిసిందే అని నేతలు పేర్కొన్నారు. ఇకపై మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇన్చార్జ్ హరీష్ బాబు పై ఎవరు అసత్య ఆరోపణలు చేసినా ధర్మవరం బీజేపీ తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరం ఇస్తుందని స్పష్టం చేశారు.

# ఐసిడిఎస్ లో కాంట్రాక్టు ఉద్యోగి నరేంద్ర రెడ్డి పై చర్యలు ఏవి?

**- జిల్లా డిఆర్ఓకి ఫిర్యాదు చేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కింద కోఆర్డినేటర్గా పనిచేస్తున్న నరేంద్ర రెడ్డి పై చర్యలు తీసుకోకపోవడం వెనక అంతర్యమేమిటంటే ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య రాష్ట్ర నాయకుడు జగదీష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య రాష్ట్ర నాయకుడు జగదీష్ మాట్లాడుతూ పీడీ జిల్లా స్థాయి అధికారులే భయాందోళనకు చెందే విధంగా కోఆర్డినేటర్ నరేంద్ర రెడ్డి భయాందోళనలకు గురి చేస్తున్నారనీ వారు పేర్కొన్నారు. దాదాపుగా ధర్మవరం సెక్టార్ లో ఉన్నటువంటి అంగనవాడి టీచర్లు అందర్నీ కూడా నాన రకాలుగా తీవ్రంగా ఇబ్బందులు పెడుతూ వారి నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అంతేకాకుండా నరేంద్రారెడ్డి విధులు నిర్వహించే కాలం అయిపోయినందున ట్రాన్స్ఫర్ చేయకుండా లాంగ్ టర్మ్ గా విధులు నిర్వహిస్తూనే ఉన్నాడన్నారు. ఒక జిల్లా స్థాయి పీడి ని బెదిరించినటువంటి వ్యక్తి లోకల్ గా ఉన్నటువంటి అంగన్వాడి టీచర్ని అయితే నేమి ఆయాలను అయితేనేమి ఏ స్థాయిలో ఇబ్బందులు గురిచేసి ఉంటారో ఒకసారి ఆలోచించాలని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా నరేంద్రారెడ్డి ఆఫీసుకు వచ్చినప్పుడు నిత్యం మద్యం మత్తులోనే ఉంటూ ఆఫీసుకు వచ్చి ఆఫీసులో ఉన్నటువంటి తోటి స్టాఫ్ పైన నానా రకాల దుర్భాషలాడుతూ తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాడు కాబట్టి తక్షణమే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నటువంటి నరేంద్ర రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని అఖిలభారత విద్యార్థి బ్లాక్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రం విడుదల



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో శనివారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఈ నెల 17వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాను నిర్వహించాలని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు 150 సంవత్సరాల క్రితమే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, హక్కులను మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారి వర్గాలకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడంతో కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మరింత దుర్మార్గంగా జీవో నెంబర్ 23 తీసుకొని రావడంతో కార్మికుల కు 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం జరుగుతున్నదన్నారు. 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడపాలని, ఈ డిమాండ్లనన్నింటిని అమలు చేయాలని ఈ నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, ఐఎఫ్టయు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు షేక్షావలి, రాందాస్, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## శేషంపల్లిలో ఘనంగా కనకదాసు జయంతి

**రామగిరి మేజర్ న్యూస్:**



రామగిరి మండలం శేషం పల్లి గ్రామంలో శనివా రం కనకదాసు 538వ జయంతి పండుగ వాతావరణం లో అత్యంత వైభవంగా నిర్వ హించారు. ముందుగా గ్రామంలోని మహిళలతోటి పూర్ణకుంభ కలిశం తో గ్రామ పురవీధులలో కురువ బీరప్ప స్వామి డల్లుల శబ్దాలతో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వచ్చారు. తర్వాత పూర్ణకుంభాన్ని కనకదాసు విగ్రహానికి సమర్పించారు. ప్రత్యేకంగా కురుబ కుల గురువులైనటువంటి గురవయ్య ల కు పాలు పోయించే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా గురవయ్యలు ప్రత్యేకమైన నృత్య కార్యక్రమాల తో ప్రజలను అలరించి ప్రత్యేకమైన ఆకర్షణ గా నిలిచింది. అనంతరం కనకదాసు జయంతికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కురుబ బంధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ జయంతి వేడుకలలో శేషంపల్లి కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ కనకదాసు కురుబ సామాజిక వర్గానికి మూలపురుషుడని, గొప్ప కృష్ణ భక్తుడు, ఆధునిక కవి, తత్వవేత్త సంగీతకారుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషంపల్లి కురుబ సంఘం నాయకులు మజ్జిగ శంకరయ్య, మల్లెల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, మజ్జిగ పెద్దన్న, కప్పల పరంధామ, మజ్జిగ కుమార్, మారెప్ప, అశ్వత్థ నారాయణ ,ప్రసాద్, కుళ్లాయప్ప ,లోకేష్, మల్లి , ప్రశాంత్, గోవర్ధన్ బాబు గ్రామస్తులు కురుబలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన దేవర రామోహన్



తాడిమర్రి మజర్ న్యూస్ : బీజేపీ మండల కన్వీనర్ దేవర రామోహన్ కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పుట్టపర్తిలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు

## పట్రపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పట్రపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీక మాస శనివారం భక్తుల సందడి నెలకొంది. పవిత్రమైన కార్తీక మాసం కావడంతో, శనివారం సందర్భంగా ఆంజనేయస్వామి వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక శనివారాలు శ్రీ ఆంజనేయస్వామికి ఎంతో ప్రీతికరమైనవిగా భావిస్తారు. శ్రీ ఆంజనేయస్వామి దర్శనం కోసం తాడిమర్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ఆవరణ అంతా భజనలు, హనుమాన్ చాలీసా పారాయణలతో ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పుస్తక పఠనం వలన విజ్ఞానం పెంపొందించుకోవాలి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :**



గుంతకల్లు పట్టణంలోని శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు రెండవ రోజు అయిన శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కదిరప్ప, చిల్డ్రన్ స్పెషలిస్ట్ శ్రీనివాస్ గుప్తగా, హాజరైనారు. పుస్తక ప్రదర్శనను విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు సందర్శించి గ్రంథాలయ ఉనికిని తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చెప్పడం జరిగింది. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ పుస్తక స్థానంలో సెల్ఫోన్ హస్తభూషణం అయింది, పుస్తకాలు పఠనం వలన జ్ఞానం పెరుగుతుందని, పుస్తకాలు చదవడం వలన గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలు తెలుసుకోవచ్చునన్నారు. విజ్ఞానం పెంపొందించుకోవడం పుస్తకం కన్నా మంచి సహవాసం ఉండదని తెలిపారు. సెలవు రోజుల్లో గ్రంథాలయమునకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం జడ్పిటిసి కదిరప్పను, స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాస గుప్తలను సత్కరించి మెమేంటో అందజేయడం జరిగింది. గ్రంథాలయ అధికారిని సుజాత మాట్లాడుతూ 20వ తేదీ వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవాలకు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ ఆదిలక్ష్మి, హేమలత లైబ్రరీయన్ ఔట్సోర్సింగ్, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు, పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో జాతీయ వారోత్సవాలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల శాఖ గ్రంథాలయం నందు శనివారం నాడు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ కమిటీ సలహాదారుడు రిటైర్డ్ ఎంఈఓ జయ చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తక సంపదను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎక్కడ అందుబాటులో లేని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి విచ్చేశారు. తొలుత ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. పుస్తక పఠనం గురించి పుస్తకం హస్త భూషణం అని పుస్తకాలు చదివే అలవాటు చిన్నప్పటినుంచి అలవర్చుకోవాలని నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకము అజ్ఞానం తొలగించి విజ్ఞానం జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకము అని తెలిపారు. గ్రంథాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ పుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదవాలని ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని చిన్న పుస్తకం చదవడం ద్వారా కూడా ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర సమరయోధులు సంబంధించి పుస్తకాలు విజ్ఞాన వినోదానికి సంబంధించి పుస్తకాలు ఆధ్యాత్మిక పుస్తకాలు కవితలు కథల పుస్తకాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు శ్రీదేవి కమిటీ కార్యవర్గ సభ్యులు నరహరమూర్తి, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రంథ పాఠకులు పాల్గొన్నారు. అంతిమంగా గ్రంథాలయ అధికారి శ్రీధర్ వందన సమర్పణ గావించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

# పద్మభూషణ్ డా ఘట్టమనేని సూపర్ స్టార్ కృష్ణ 3వర్ధంతి

**కళామతల్లి ముద్దు బిడ్డ కృష్ణకు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఇచ్చి గౌరవించాలి**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గంలో దివంగత పార్లమెంట్ సభ్యులుగా, దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు తుఫాను బాధితులకోసం జోలే పట్టి విరాళాలు సేకరించిన కృష్ణ తెలుగు సినిమా పరిశ్రమ ఎన్నో సేవలు, తెలుగు జాతి గౌరవం అల్లూరి సీతారామరాజు సినిమా ద్వారా దేశ భక్తి అంశాలతో సినిమాలు చేసిన కృష్ణ సేవలు చిరస్మరణీయం అని శనివారం కృష్ణ సేన అధ్యక్షులు పూజారి చిన్న నాగప్ప, జిలేబి శీను ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, కౌన్సిలర్ సుధీర్, శ్రీకాంత్ బాబు, హార్టీ కల్చర్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్ రోజ్లీ రాజేష్, పూల గోవింద్, గ్యాస్ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ డికె రామాంజనేయులు, వెలుగు నాగరాజు, మేడ నాగభూషణం, ఓబుళరాజు, తప్పల్ బాబా, గోపారం శ్రీనివాసులు, వెటర్నరీ మల్లి, అర్డిటి బీమశంకర్, ఇంజనీర్ శోభన్ బాబు, మహబూబ్ బాషా, శ్రీనివాస్ గౌడ్, దొడగట్టు కిష్టా, గోవింద్, మంజు, జోసెఫ్ కిశోర్, నాగరాజు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



కంబదూరు, మేజర్ న్యూస్ : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎంపీ, రాష్ట్ర సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు కంబదూరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జడ్పిటిసి గుద్దెల్ల నాగరాజు, కళ్యాణదుర్గం ఆర్టిఐ విభాగం కన్వీనర్ కిరణ్, మైనార్టీ విభాగం కన్వీనర్ దాదు, ఎంపీపీ లక్ష్మీదేవమ్మ తనయుడు భీమేష్, రూరల్ కన్వీనర్ హనుమంత రాయుడు, వైస్ ఎంపీపీ సోమశేఖర్, కంబదూరు టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, కో ఆప్షన్ మెంబర్ ఫయాజ్, మండల బూతు విభాగం కన్వీనర్ మీసేవ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మల్లారి వెంకటేశులు, ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుద్దేళ్ల సర్పంచ్ బాపూజీ, క్రాంతి, శ్రీకాంత్, ఓంటా రెడ్డిపల్లి వెంకటేశులు, ఈడిగ మారుతి, దినాకర్, కావేటి నాగార్జున, బేల్దారి రాయుడు, అనిల్, ఓంటా రెడ్డిపల్లి హనుమంత రాయుడు మాజీ డీలర్ శ్రీనివాసులు, అచ్చంపల్లి హరి, మంద నాగరాజు, కాజా, వడ్డే గంగన్న, విల్సన్ రవి, మాజీ డీలర్ భాస్కర్, పవన్, మాజీ డీలర్స్ శివప్రసాద్, మాజీ వార్డు మెంబర్ మల్లికార్జున, మారుతి, కోట హనుమంతరాయుడు, పెరుమాళ్ళ మల్లేశప్ప, కార్పెంటర్ గంగాధర, జాకీర్, జల్లిపల్లి తలారి రామాంజనేయులు అంజి, శ్రీనివాసులు, కావేటి రమేష్, మార్కయ్య, టైలర్ ప్రసాద్ ఈరన్న నాగరాజు సునీల్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, కంబదూరు మండలం అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ పద్మావతి



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 8నందు సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో మొక్కలు నాటించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. అలాగే హ్యాండ్ వాష్ గురించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ పిల్లలతో వారి తల్లిదండ్రులతో పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ సుశీలమ్మ, భారతి, ఓబులమ్మ, గ్రామ ప్రజలు అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో ఆదివాసి బిర్సా ముండా జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామపంచాయతీ కార్యాలయంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఈవో ఆర్డీ గోపాల్ పంచాయతీ కార్యదర్శులు మంజునాథ, మల్లికార్జున, సచివాలయ సిబ్బంది భార్గవి, రజిని కుమార్ స్వామి పాల్గొని ఆదివాసి దేశ స్వాతంత్ర్య యోధుడు బిర్సా ముండా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా నాయకులు అధికారులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య%శీ% కోసం, స్వధర్మ రక్షణ కోసం, ఆదివాసి వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. చరిత్రలో అలాంటి వీరగాథ భగవాన్ బిర్సా ముండా ఒకరు, అతను జీవితం, జీవించింది కేవలం 25 సంవత్సరాలే అయినా తన జీవితంలో ఆదివాసీలను అత్యంత ప్రభావితం చేసిన వీరుడు బిర్సా ముండా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలకు బెలుగుప్ప విద్యార్థి ఎంపిక



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్ (9వ తరగతి) స్కూల్ గేమ్ ఫెడరేషన్ యు - 19 బేస్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గోపాల్ రెడ్డి పిడి తెలిపారు. అక్టోబర్ 14 న ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్, అనంతపురం నందు జరిగిన బేస్బాల్ జిల్లా స్థాయి సెలెక్షన్స్ లలో భరత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. తూర్పు గోదావరి జిల్లా, కోవూరులో ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే అండర్-19 బేస్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాల్గొనడానికి వెళ్ళాడని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన భరత్ ను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయులు నాగరాజు కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం రాష్ట్ర స్థాయి పోటీలలో విజయంతో తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ నిమ్మల యువ శేఖర్, విద్యాధరణి పెళ్లిరోజు వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, నిమ్మల యువ శేఖర్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు శనివారం వారి స్వగృహంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహిళలు అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి, గజ మాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి, పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి దేవా నరసింహప్ప, నరసురామ్, ప్రభాకర్, మాజీ వైస్ ఎంపిపి చింతా భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు, రామచంద్ర, కట్టనారాయణ, డైరెక్టర్ చాంద్ బాషా రుషభదేవుడు, జయ బిగ్ బాస్ రామాంజనేయులు డాక్టర్ రామయ్య, పొగాకు హరి, లక్ష్మీ నరసు, నరేష్ కుమార్, నాగమణి, కావేరితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రతపై అవగాహన

**ఉరవకొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో**
**స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యక్తిగత పరిశుభ్రత - సమాజ పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రవిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఎంఈఓ ఈశ్వరప్ప తెలిపారు. శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో రవి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు మండల స్థాయి అధికారులు, పంచాయతీ గౌరవ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించి, అందరి చేత అధికారులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. భోజనానికి ముందు తరువాత పిల్లలు తమ చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని చెప్పారు. దుకాణదారులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటి నిల్వకు డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్లాత్ మిత్రులు రోడ్డు, బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, రామాంజనేయులు, ప్రభాకర్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

**- తాటిచర్లలో తాగునీటి ట్యాంక్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**
**- విద్యార్థులతో కలిసి .. చీపుర్లతో వీధులను శుభ్రం చేసిన ఎమ్మెల్యే**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో రూ. 30లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం భూమి పూజ చేశారు. తొలుత గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తరచుగా చేతులు కడుక్కోవాలని, పరిసరాలను, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. పరిశుభ్రతపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత గ్రామంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా పనులు చేస్తున్నట్లు చెప్పారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు, సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నట్టు చెప్పారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో సమస్యలు పట్టించుకోకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రాధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. నేరుగా వారి ఇళ్లవద్దకు వెళ్లి చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు.. అధైర్యపడవద్దని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, నాయకులు పాముదాయి రఘు, కోరుకుంటా నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. ఉదయం కార్యక్రమాన్ని రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రజలు తరచుగా వచ్చే ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండడం అత్యంత ముఖ్యమని ఆయన వివరించారు. అనంతరం సిబ్బందిని బృందాలుగా విభజించి కార్యాలయ ప్రాంగణంలో శుభ్రత పనులను చేపట్టారు. గది గదుల్లో శుభ్రపరిచే కార్యక్రమం, చెత్త తొలగింపు, ఎండిన ఆకుల సేకరణ, మార్గాలు మరియు పార్కింగ్ ప్రదేశాల పరిశుభ్రత వంటి పనులు నిర్వహించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, చెత్త వర్గీకరణపై అవగాహన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి నియమిత శుభ్రత కార్యక్రమాలు కార్యాచరణలో మెరుగుదలకు, సిబ్బందిలో బాధ్యతాభావం పెంపుకు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమం ముగింపులో సేకరించిన చెత్తను సక్రమంగా పారవేసి, స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడిని ఖండించిన మండల కన్వీనర్ త్రిలోక్నాథ్



అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 15 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని మండల కన్వీనర్ త్రిలోకనాత్ అన్నారు. ఇందులో భాగంగానే శనివారం హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి జరిగిందన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి బాధ్యులు ఎవరో సీసీ కెమెరాల్లో రికార్డయి ఉందని, తక్షణం వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసుశాఖను కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.

# భవన, నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల



యాడికి, మేజర్ న్యూస్ : ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ఇతర అవసరాలకు దారిమళ్లించడం తక్షణం ఆపి, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి, కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై జరగనున్న ఈ ధర్నాలో అధిక సంఖ్యలో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, రామాంజనేయులు, వరలక్ష్మి, సీఐటీయూ నాయకులు ఉమా గౌడ్, మహాలక్ష్మి, బషీర్ అహ్మద్, మాయకుంట్ల మోహన్ అలాగే అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ పాల్గొని ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ, సామూహిక పరిశుభ్రత కొరకు బహిరంగ మలమూత్ర విసర్జన నివారించడంలోనూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలని గుర్తు చేశారు. ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి కళాశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి. వెంకట రాముడు, ఎం. పరమేష్, అధ్యాపకులు డాక్టర్ జె. కృష్ణవేణి, డాక్టర్ కె. ఎం రాజేష్, నారాయణస్వామి, ఎం సుధాకర్, డాక్టర్ రమేష్ బాబు, సుజాత, సిరాజ్ అలీ ఖాన్, నీలి వెంకటేశులు, రమేష్, గాయత్రి, ప్రభాకర్, రామాంజనేయులు, నాగేందర్ రెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వాల్మీకి జయంతి వేడుకలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మండల పరిధిలోని నిజవల్లి గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వాల్మీకులు నిర్వహించే వాల్మీకి జయంతి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనేక మంది మహిళలు బోనాలతో పూర్ణకుంభాలతో గ్రామ ప్రధాన వీధుల గుండా వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపుగా వచ్చారు. అనంతరం పండ్లు పలహారాలు కొబ్బరికాయలు సమర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకులందరూ పండుగ వాతావరణంలో వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోలహాలంగా జరిగిన ఈ కార్యక్రమంలో వాల్మీక సంఘం నాయకులు గ్రామములోని వాల్మీకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీల సమగ్ర కులగణన జరిపించాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్**



**అనంతపురం విద్య, నవంబర్ 15 :** స్థానిక సంస్థల ఎన్నికలకు జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కులగణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు మాట్లాడుతూ.. బీసీ జనగణన వర్గీకరణ జరపకుండా స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడిచిన రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించడమే అన్నారు. హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందేనన్నారు. హైకోర్టు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శిలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణకు ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరఫున సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణలో బీసీల కులగణన చేయకపోవడంతో వేలాది పదవులు బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకైనా బీసీలకు చట్టసభల్లో 33శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని, ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన వెంపరికల్ డేటాను సేకరించేలా, సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. 139 బీసీ కులాలలో ఎవరు ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా.. ఎవరికని ఎంత రిజర్వేషన్లు అమలు జరుగుతారని వారు ప్రశ్నించారు. స్థానిక సంస్థ ఎన్నికల గడువు ముగియటకు ఆరు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నందున, మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువజన నాయకుడు గౌతమ్, కోటి రామాంజి, శివ ప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, శోభనాచారి, మల్లికార్జున్ గౌడ్, జయా చారి, చిట్టేకార శీను, బీసీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి నీటి కాలువలను పరిశీలించిన మండల బిజెపి నాయకులు



**రోళ్ల, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని వద్రహట్టి గ్రామంలో శనివారం మురికి నీటి కాలువలను మండల బీజేపీ నాయకులు పరిశీలించారు. గత పది సంవత్సరాల నుండి నీటి కాలువలను శుభ్రం చేయకపోవడంతో చుట్టుపక్కన నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు. పంచాయితీ కార్యదర్శి కి పలుమార్లు మురుగునీటి సమస్యపై విన్నవించినప్పటికీ ఉపయోగం లేకపోవడంతో శనివారం మండల బిజెపి నాయకులు స్వయంగా గ్రామానికి వెళ్లి కాలువలను పరిశీలించారు. మురుగునీటి కాలువల సమస్యను పరిష్కరించే విధంగా అధికారులకు తెలియజేస్తామని నాయకులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బద్రీనాయక్, మండల జనరల్ సెక్రెటరీ హనుమంతప్ప, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా పన్నుల వసూలు పూర్తి చేయాలి

**- డిఎల్‌డివో నాగశివలీల**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నిర్ణీత గడువు లోగా పంచాయతీలో పన్నుల వసూళ్లను పూర్తి చేయాలని డిఎల్‌డివో నాగశివలీల పంచాయతీ అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడివో పి.దివాకర్, డిప్యూటి ఎంపీడిటో వెంకటనాయుడు, పంచాయతీ కార్యదర్శి యూ. హిదయతుల్లా, సచివాలయ ఉద్యోగులతో డిఎల్‌డివో నాగశివలీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని పన్నులను.. పంచాయతీలో ప్రజల నుంచి వసూలు చేసి వందశాతం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని..పన్నుల వసూళ్లతో నిర్లక్ష్యం వహించద్దని అధికారులు, సిబ్బందికి సూచించారు. సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసియాప్‌లో పొందుపరచాలని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 18న సామాజిక న్యాయ, ఆత్మగౌరవ ఆందోళనలు

**-సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం, జన గణనలో కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్లతో సీపీఐ జాతీయ సమితి ఈనెల 18న దేశ వ్యాప్త ఆందోళనలకు పిలుపులో భాగంగా...జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ళ కాలంలో దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, దేశంలో మతోన్మాద, ఆర్ఎస్ఎస్,సంఘపరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం,ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. ఇందుకు ఉదాహరణ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది కోర్టులోనే దాడి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నా.. అన్ని కులాల..సమాన అవకాశం కోసం. జనగణనలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయిస్తేనే..వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. 18న సీపీఐ జిల్లా వ్యాప్త ఆందోళనలలో ప్రజలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని నారాయణస్వామి పిలుపునిచ్చారు.



## కన్నడ పాఠశాల ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి

**హీరేహాళ్ మేజర్ న్యూస్:** ఈ రోజు డి హిరేహాల్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ సహకారంతో కన్నడ పాఠశాలకు సంబంధించిన ఎస్ జి టి మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ఫిజికల్ సైన్స్ మరియు మ్యాథ్స్ పోస్టులను వచ్చే డీఎస్సీ చూపించాలని అనే విషయాల గురించి జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు కు వినతి పత్రం అందించారు. అనంతపురం జిల్లా సైన్స్ సెంటర్ లో జరుగుతున్న క్యాడర్ స్ట్రెంగ్త్ పనిలో కన్నడ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో హీరేహాళ్ మండల అధ్యక్షులు బి. హిరలప్ప డిస్ట్రిక్ కౌన్సిల్ మెంబెర్ అయ్యన్న,ధనుంజయ డీఎస్సీ అభ్యర్థి కృష్ణ నాయక్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ల

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఏనుగొండ దశరథ రామయ్య నాయుడు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు పాల్గొని జ్ఞాపికను బహుకరించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పిటిసి బసిరెడ్డి అనిత విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ షమీవుల్లా, సీనియర్ నాయకులు లక్ష్మీపతి యాదవ్, కల్లిపల్లి శ్రీనివాసులు, లాటరీ ముస్తఫా, పెద్ద మౌలాలి,ఎం.ఆర్ ఆంజనప్ప లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ నిర్మాణం భూమి పూజ

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గుండువారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే అతి పురాతన శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానం కి శనివారం వేద పండితులు సుధీర్శర్మ చే దేవాలయం భూమి పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. భూమి పూజకు వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో గ్రామంలోని, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 17న ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనకు తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 17న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద " దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన" నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని దళితులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఎం ఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారి శంకర్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై బూటు విసిరి, తీవ్రంగా అవమానించిన నిందితుడు అడ్వకేట్ రాకేష్ పై కేసు నమోదు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. సనాతన ధర్మం పేరుతో దళితులపై దాడులు చేయడం, అవమానాలకు గురి చేయడం సరైంది కాదన్నారు. దేశంలో మెజారిటీ దళితులు హిందూ ధర్మాన్ని ఆచరిస్తున్నారనీ, దళితులు తమ ఆత్మగౌరవం కోసమే అంబేద్కర్ భావజాలాన్ని అనుసరిస్తుంటే.. దీన్ని జీర్ణించుకోలేని శక్తులు ధర్మం, దేవుని పేరు చెప్పి దళితులను అవమానాలకు గురిచేస్తున్నారనీ తెలిపారు. ఈ నిరసన ఉద్యమానికి దేశంలోని ప్రధాన దళిత నేతలు హాజరవుతారని బండారు శంకర్ తెలియజేశారు.



## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలియ జేశారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు శనివారం చిలమత్తూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది విద్యార్థులు గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు తిలకించి పుస్తక పఠనం చేశారు. విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంటూ గ్రంథాలయాలకు దగ్గరగా ఉండాలన్నారు .ప్రతిరోజు విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంచుకొని మంచి విద్యార్థులు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో త్రాగునీటి సమస్యకై నూతన పైప్ లైన్ ఏర్పాటు

**మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు**



**మడకశిర, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని కొత్త మసీదు ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి పైప్ లైన్ ను తుప్పు పట్టి అ పైప్ లైన్ లోకి మురికి నీరు చేరుతున్నాయని సమాచారం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు శనివారం జేసీబీ ద్వారా పాత పైపును తొలగించి దాని స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేశారు. తాగునీటికై కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజుకు పట్టణవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్., డాక్టర్ నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభించిన వాటినే ఎమ్మెల్యే ప్రారంభిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు

**నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**

**డంప్ యార్డులో ఏ బీసీ సెంటర్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించిన వారు ఎక్కడ**

**రాష్ట్రమంతా ఒక్కొక్క కుక్కకు 1500 అందిస్తే, అనంతలో 1650 ఇదేమి లెక్క......**



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 15:** అనంతపురంలో వింత వ్యవహారానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెర లేపారు. గత ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ పాలకవర్గం నేతృత్వంలో నిర్వహించిన ప్రారంభించిన వాటినే ఈయన మళ్లీమళ్లీ ప్రారంభిస్తూ కొత్త శకానికి తెర లేపారు. ఇందులో భాగంగా శనివారం డంప్ యార్డ్ లో అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించి తన పాత వ్యవహారాన్ని పున ప్రారంభించారు. గతంలో డంప్ యార్డ్ కేంద్రంగా ఏబీసీ కేంద్రాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించిన వారు ప్రస్తుతం ఎక్కడికి వెళ్లారంటూ అనంతపురం నగరపాలక సంస్థ నగర మేయర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. గత జనవరి 2024 సంవత్సరంలో సంతుల జీవ కళ్యాణ్ ఏజెన్సీ ద్వారా ఏబీసీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఎమ్మెల్యే, వాలంటీర్ ఆర్గనైజేషన్స్ ఏ బి సి కేంద్రం పై అనేక విమర్శలు ఆరోపణలు చేశారు. రికార్డులు లేకుండా 60 లక్షలు కా చేసారని విమర్శలు చేయడం తగదన్నారు. ఆయన లెక్క ప్రకారం 4700 కుక్కలకు ఒక్కో కుక్క చొప్పున 1500 ప్రకారం 70 లక్షల 50 వేలు అవుతున్నాయి. కానీ ఆయన 60 లక్షలు బిల్లులు పెట్టుకున్నారన్నారు. అందులో జరిగిన అవినీతి తెలుసుకొని బిల్లులను ఆపేయడం జరిగిందని కేవలం 14 లక్షలు మాత్రమే బిల్లులు అందించారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 3652 కుక్కలకు 54 లక్షల 78,000 ఐఏఎస్ కమిషనర్ గా ఉండి పూర్తి స్థాయిలో వాటిని పరిశీలించిన అనంతరం బిల్లులను చేయడం జరిగింది. వాటికి సంబంధించి ఏజెన్సీకి రెండు బిల్లులను అందించడం జరిగింది. ఒకటి పది లక్షల 65000 కాగా మరొకటి 14లక్షల అరవై నాలుగు వేలు అందించామన్నారు. వీటికి సంబంధించి ఆరోపణలు రావడంతో 29 లక్షల 49000 తామే ఆపేశామని తెలిపారు. కానీ సంబంధిత ఏజెన్సీకి గుట్టు చప్పుడు కాకుండా బిల్లులను అందించమని ఎమ్మెల్యే ఆదేశించారని వాటికి సంబంధించిన పూర్తి నివేదికలు తమకు అందాయి. తాము కాజేయాలనుకుంటే బిల్లులను ఎందుకు ఆపుతామని ప్రశ్నించారు. బాధ్యత కలిగిన ఎమ్మెల్యే అవగాహన లేకుండా మాట్లాడడం వాస్తవాలను తప్పుదోవ పట్టించడం వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి అని హితవు పలికారు. కేటాయించడం సంతోషం కానీ ఇందులో రాష్ట్రం మొత్తం ఒక్కో కుక్కకు 1500 ప్రకారం స్టెరిలైజేషన్ కు అందిస్తుంటే కేవలం అనంతపురం నగరపాలక సంస్థలో మాత్రమే 1650 రూపాయల చొప్పున కేటాయించడంపై తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇందులో ఎవరి భాగస్వామ్యంతో ఇలా రేట్లు పెంచి అందిస్తున్నారంటూ ప్రశ్నించారు. గతంలో ఏబీసీ సెంటర్లోని బిల్డింగ్ స్ట్రక్చర్ రూములు కేటాయిస్తే ఆపరేషన్ థియేటర్ కు సంబంధించి స్ట్రెచ్చర్, ట్రాలీ ఆటో క్లేవ్ మిషన్, ఫ్రీజర్, వేయింగ్ మిషన్ పరికరాలను ఇప్పుడు ఏజెన్సీకి అన్ని నగర పాలక సంస్థ వారు అందించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏజెన్సీ పై ఎందుకు అంత ప్రేమ అర్థంకాని పరిస్థితి నెలకొంది. గత ఏజెన్సీలో మొత్తం వారే తెచ్చుకోగా ప్రస్తుతం ఉన్న ఏజెన్సీకి అన్ని నగరపాలక సంస్థ సమకూర్చడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో సోషల్ మీడియా వేదికగా మాకు రాజకీయంగా సరిపోని వారు సంబంధిత ఏజెన్సీకి పిఆర్సి లేదని ఆపేశారు. ప్రస్తుతం ఉన్న స్నేహ అనిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి ఎలాంటి పిఆర్సి లేదని వివిధ రకాలైన సర్టిఫికెట్లు కూడా లేవని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు గతంలో ప్రశ్నించిన వివిధ సోషల్ మీడియా వేదికలు యూట్యూబర్లు వీటి పై ప్రశ్నిస్తారా..... వారి నోరు మూగ పోయిందా అంటూ నగర మేయర్ ధ్వజమెత్తారు. యూట్యూబర్లు సోషల్ మీడియా వేదికలలో ఉండేవారు కేవలం తమ టిఆర్పిని పెంచుకునేందుకు వీవర్స్ పెంచుకునే దిశగా ప్రయత్నాలు చేశారు. ప్రస్తుతం దీనిపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఇప్పుడైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం పూర్తిగా మానేయాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటరీ విభాగం నగర అధ్యక్షుడు కోనా రాజారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకే కుల్లాయి స్వామి, రియాజ్, భరత్

## ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రిలీవ్

### ఇన్చార్జ్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ గా గంగాధర్ రెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 15:** అనంతపురం జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ గా ఉన్న డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి శనివారం రిలీవ్ అయ్యారు. ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ గా తన ఐదేళ్ల సర్వీస్ ను పూర్తి చేసిన నేపథ్యంలో ఆయనను తన పేరెంట్ డిపార్ట్మెంట్ కు వెళ్లేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన శనివారం రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో ఇన్చార్జ్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ గా డాక్టర్ గంగాధర్ రెడ్డి వ్యవహరించనున్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి...



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - సత్యసాయి జిల్లాలో బిజెపి సంస్థాగత బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ గ్రామస్థాయిలో బలోపేతానికి బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు, బిజెపి మండల కమిటీలు వేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధ్యక్షతన పతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డబల్ ఇంజన్ సర్కార్ వల్ల ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని, పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మండల అధ్యక్షులు,జిల్లా నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని, ఇప్పటినుంచే గ్రామస్థాయిలో పర్యటన ఏర్పాటు చేసుకొని ప్రజలతో మమేకం కావాలని సూచించారు.

## వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీగా రంగనాథ్.



**మడకశిర,మేజర్ న్యూస్:** వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావుకు అదేవిధంగా వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్పకు, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తల అందరికీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ రంగనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ, తన పై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పటినుండి పార్టీలో మరింత బాధ్యతగా పనిచేస్తానని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బోలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ముద్దుల మనవడితో ఆడుకున్న మాజీమంత్రి రఘువీరా..



**మడకశిర రూరల్ న్యూస్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో రఘువీరారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు.ఆయన మడకశిర నియోజకవర్గం మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.మంత్రిగా రాష్ట్ర ప్రజలకు మరియు మడకశిర నియోజకవర్గ ప్రజలకు కష్ట కాలంలో అండగా నిలిచి ఎందరికో ఆదర్శంగా నిలిచి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన గొప్ప నాయకుడు మాజీమంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి.అలాంటి గొప్ప మహానుభావుడు.ఒక సాధారణ వ్యక్తిగా మడకశిర నియోజకవర్గ ప్రజలతో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా ఉంటూ గ్రామంలోని పలు దైవ కార్యాలలో పాల్గొంటూ తనవంతు సేవలందిస్తున్న వ్యక్తి శక్తి రఘువీరారెడ్డి.తన ముద్దుల మనవడిని తన తండ్రి కావేరప్ప,పేరుతో ముద్దుగా మనవడిని పిలుస్తూ..కల్మషం లేని మనసుతో ఎంతో సరదాగా సంతోషంగా మనవడితో ఆడుకుంటు గడిపిన మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

**బొమ్మనహాళ్ మేజర్ న్యూస్:** బొమ్మనహల్ మండలం ఉప్పర హాల్ గ్రామం సందర్శించి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన కంపోస్ట్ పిట్ గ్రా%శీ%డింగ్ చేసి గ్రామంలో నిర్మించిన పశువుల తొట్టెను బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయ భాస్కర్ శనివారం పరిశీలించారు. గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని అనంతరం శ్రీధర గట్టగ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్మించిన నాడెప్ ఫిట్స్ పరిశీలించి గ్రామంలో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ అందరితో చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా జూటూరు చంద్ర కుమార్

### - మాజీ సీఎం, మాజీ ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ జూటూరు చంద్ర కుమార్‌ను నియమిస్తూ శనివారం కేంద్ర పార్టీ కార్యలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా జూటూరు చంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీలకు సముచిత స్థానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని, ఎస్సీల అభ్యున్నతి కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తామని తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన వైసీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రోడ్డంతా గుంతలమయం..

### ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పట్లోఉండాల్సిందే..

**నార్పల మేజర్ న్యూస్:** నార్పల నుండి నాయనపల్లికి పోవు రహదారిలో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణాలు సాగించాలని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటేనే ఏ క్షణం ఏమి జరుగుతుందో ఏమో అని వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత కొద్ది నెలలు అవుతున్నా ఈ రోడ్డు గుంతలతో నిండి ఉన్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం చాలా విచారకరమని, ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోకపోగా గర్భవతులు, వృద్ధులు ఈ గుంతల రోడ్డు మీద ప్రయాణాలు చేయాలంటేనే భయమేస్తుందని, కనీసం ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపించి వాహనదారులు మరియు ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని వాహనదారులు కోరుతున్నారు.

# దేశ స్వతంత్రం కోసం బిర్సా ముండా త్యాగం చిరస్మరణీయం

## - 150వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశ స్వాతంత్రోద్యమ సమయంలో దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గిరిజన యోధుడుశ్రీ బిర్సాముండ చరిత్రలో చిరస్మ నీయులుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.శనివారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్సా ముండా చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో పాటు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప డిఆర్ఓ మలోలా, గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి , బంజారా సంక్షేమ సమితి సీనియర్ నాయకులు కేశవ్ నాయక్ ,ఉమామహేశ్వరీ, పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు జయంతి వేడుకలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తొలుత జ్యోతి ప్రజలను చేసి బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినీ బృందం ఆధ్వర్యంలో సాంప్రదాయ గిరిజన స్వాగత నృత్య ప్రదర్శనలు జరిగాయి.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ ఝూర?ండ్ అటవీక ప్రాంతాలలో బ్రిటిష్ కాలంలో జరిగిన మినీ ఉద్యమానికి సారథ్యం వహించిన అతి తక్కువ వయసు కలిగిన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా అని తెలిపారు. పాతికేళ్లైనా రాకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన బిర్సా ముండా సాహసాలను స్మరించుకుంటూ భారత ప్రభుత్వం నవంబర్ 15వ తేదీని జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సమాజంలో గిరిజన ఆదివాసుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను రూపొందించి వాటిని..అమలు చేసే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బిర్సా ముండా జాతికి చేసిన సేవలను గుర్తించి నేడు ప్రభుత్వం జయంతి వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గిరిజన కుటుంబాల్లోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వాటిపై అవగాహన కలిగి అర్హులైన వారందరూ పథకాలను సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ధర్తీ అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గిరిజనాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నట్లు కలెక్టర్ 



తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించి నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన బర్సాముండా జీవిత చరిత్ర ను విద్యార్థులకు తెలియజేస్తూ మంచి విద్యా బోధనలను నేర్పించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిశీలించి అవసరమైన మేరకు చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తానని గిరిజనుల సంక్షేమం కోసం తన వంతు సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నేతృత్వంలో గిరిజనుల అభివృద్ధికి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ముద్దుబిడ్డ బిర్సా ముండా జయంతిని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ఆధునిక వ్యవస్థలు ఏర్పడక ముందే ఎన్నో సవాలను ఎదుర్కొంటూ ఈ భూమిని ప్రకృతిని రక్షించిన ఆదివాసి వీరులలో శ్రీ బిర్సా ముండా ప్రముఖుడని తెలిపారు.గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ నాయక్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే చిరంజీవి పలువురు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గిరిజన ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. బిర్సా ముండా జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతపురం నవోదయ కాలనీలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.జిల్లాలో ఈనెల 1 తేదీ నుంచి నేటి వరకు జయంతి.. కార్యక్రమాల్లో భాగంగా ఆయా పాఠశాలలు వసతి గృహాల్లో విద్యార్థులకు ఆటపాట క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు రవి నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అనిల్ ,శంకర్, ఇందిరా, రంగనాయకులు ,తదితరులు గిరిజన పాఠశాలల విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట జాబితాను రైతు సేవా కేంద్రాలలో విడుదల..

**కూడేరు మేజర్ న్యూస్:-** రైతు సేవా కేంద్రాలలో మండల వ్యాప్తంగా ఈ పంట సామాజిక తనిఖీ కార్యక్రమం నందు భాగంగా కూడేరు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన 



సమావేశం లోఖరీఫ్ లో జరిగిన. ఈ పంట జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. శనివారం గొట్టుకూరు గ్రామం యందు జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ రైతులు తమ తమ పేర్లను ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాలలో పరిశీలించుకోవాలని, ఏదైనా తప్పు ఒప్పులు తేడా ఉన్న వెంటనే సంబంధిత అధికారికి గ్రీవెన్స్ ను సోమవారం లోగా ఇవ్వాల్సిందిగా ఆయన మండల రైతులకు సూచించారు.

## ఎస్సీ సెల్ మండలాధ్యక్షులుగా ప్రభుదాస్



**నార్పల మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా ప్రభుదాస్ ని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా తమ మీద నమ్మకముంచి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా మాజీ శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డికి, సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ కి, తమకి ఈ పదవి రావడంలో సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి చిత్తశుద్ధి లేకుండా తమవంతు కృషి చేస్తానని మరియు మండలంలోని దళితుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తెదేపా సీనియర్ నాయకులను పరామర్శించిన మండల అధ్యక్షులు నాగరాజు

**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండలం కల్లుమరి పంచాయతీ లోని గంతలపల్లి,గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిమ్మప్ప మరియు వెంకటస్వామి,లు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స 



తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మడకశిర మండల అధ్యక్షులు కల్లుమరి నాగరాజు,వారిని పరామర్శించి ఆరోగ్య విషయాల గురించి తెలుసుకోవడం జరిగింది. అధ్యక్షులు నాగరాజు తో పాటు వార్డ్ మెంబర్ జంగం రెడ్డి,మాజీ సర్పంచ్ మల్లే గౌడ్,ఎల్లోటి రంగనాథ్,డీలర్ మధుసూదన్,నాగభూషణం, ఆంజనేయులు తదితరులు పరామర్శించారు.



## వైకాపా జిల్లా ఎస్సీ సెల్ విభాగంలో మండలంలోని పలువురు నియామకం

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 15:** స్థానిక మండల వైకాపా నాయకులకు జిల్లా ఎస్సీ సెల్ విభాగంలో మండలంలోని వైకాపా నాయకులకు చోటు చాలా హర్షించదగ్గ విషయమని నియామకం అందుకున్న శ్రేణులు జిల్లా వైకాపా ఎస్సీ సెల్ విభాగం సెక్రెటరీగా వైకాపా సీనియర్ నాయకుడు నారాయణప్ప, హేమావతి వైకాపా సీనియర్ యువ నాయకుడు బి డి నరసింహ మూర్తి, పేలుబండ యువ నాయకుడు బసవరాజు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ సూచనల మేరకు ఇందుకు సహకరించిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు కి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు కి సత్య సాయి జిల్లా ఏడు నియోజకవర్గాల సమన్వయకర్తలు మరియు ముఖ్యంగా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అలానే నియోజకవర్గంలోని ప్రముఖ సీనియర్ వైకాపా నాయకులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ విభాగం కార్యవర్గ నా ప్రియమైన సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇప్పటినుంచి మా బాధ్యత గొప్పది మరింత బాధ్యతగా పని చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బోలోపేతం చేయాలని మనసారా కోరుకుంటూ మునుముందు ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు నరసింహమూర్తి ద్వారా నియామకం అందుకున్నట్లు వారు తెలిపారు.

## కామారుపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని కామారుపల్లి గ్రామంలో శ్రీ వాణి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించి .. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పై ప్రజలకు అవగాహన 




కల్పించారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా తమ ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో కోటి సంతకాల సేకరణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలోని 33వ డివిజన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. స్థానిక కార్పొరేటర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్‌తో పాటు డివిజన్ కన్వీనర్ అంజలి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉష, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభ, బీసీ సెల్ జిల్లా సెక్రటరీ కోడూరు రాము, ఎంప్లాయిస్ పెన్షనర్స్ నగర అధ్యక్షుడు వెంకటేష్, వైసీపీ నగర కార్యదర్శి సురేంద్ర, నాయకులు అంజి, సాయి, నాగార్జున, ఫని, అఖిల్, పోతులయ్య తదితరులు ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించారు.

## మండల ప్రధాన కార్యదర్శి చిగిచెర్ల రామయ్య

**నార్పల మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిగిచెర్ల రామయ్య ను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా తమ మీద నమ్మకముంచి మండల ప్రధాన కార్యదర్శి చిగిచెర్ల రామయ్య పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా మాజీ శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డికి, సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ కి, తమకి ఈ పదవి రావడంలో సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి చిత్తశుద్ధి లేకుండా తమవంతు కృషి చేస్తానని మరియు మండలంలోని దళితుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## దర్గా హొన్నూరు వీధులలో కంపు కొడుతున్న దుర్వాసన

**బొమ్మనహల్ మేజర్ న్యూస్:** బొమ్మనహల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో ఏ వీధిలో చూసిన వర్షపు నీరు నిలువ ఉండి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కనేకల్ కి వెళ్లే రహదారి, పలు వీధులు, బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు నిల్వ ఉండడంతో ప్రతి ఒక్కరూ ఇదేమి గ్రామం ఇంత వాసన ఎక్కడపడితే అక్కడ 



మురికి నీరు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామ సర్పంచ్ శుభ్రం చేయిస్తున్న వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు బట్టలు పిండే నీళ్లు, స్థానం చేసే నీళ్లు వీధుల్లోకి వదులుతుండడంతో వాసన కంపు కొడుతున్నది. రాత్రిపూట వృద్ధులు వికలాంగులు బయటకు రావాలన్న ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది

# జనసేన నాయకుడు నోరు అదుపులో ఉంచుకో

## -యూత్ ప్రెసిడెంట్ నాగార్జున రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పై పుట్టపర్తి నియోజ కవర్గ జనసేన నాయ కుడు అబ్దుల్ మాట్లాడిన తీరుపై యూత్ ప్రెసిడెంట్ నాగార్జున రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడా లని గట్టిగా హెచ్చరిం చారు. అబ్దుల్ ఎవరి నైనా స్థాయిని మరిచి మాట్లాడడం సమం జసం కాదని, మా నాయకుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నీ నాలుక కోస్తానని, నీ స్థాయికి తగ్గ మాట్లా డడం సబబు కాదని, సమాజంలో తెలుసు కోవాల్సిన ఎన్నో విషయాలు ఉన్నా యన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక నాయకుడు మా నాయకుడు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి అని, ఆ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు.నియోజకవర్గానికి 25 వేల పై చిలుకు పక్కగృహాలు మంజూరు చేయించి పేదలకు ఆశ్రయం కల్పించిన నాయకు డిగా, నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ హైవే, పుట్ట పర్తి సుందరీకరణ పనులు సిమెంట్ రోడ్ల నిర్మాణాలు అనేక గ్రామాలకు తారు రోడ్లు వేయించి పేద ప్రజల హృదయాల్లో నిలిచిన మహా నాయ కుడు గా ఉన్నార న్నారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి చలవతో నియోజకవర్గాన్ని అప్పట్లో అభివృద్ధి పథంలో నడిపించ డానికి సాయి శక్తుల కృషి చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న పింఛన్లను సైతం తొలగిస్తున్నారని, కొత్తగా మంజూరు చేసింది లేదని విమ ర్శించారు. అప్పటి ముఖ్యమంత్రి మా నాయకుడు జగన్మో హన్ రెడ్డి ప్రతి నెల అర్హులైన పేదలకు మందికి ఇచ్చిన ఘన త మా నాయకులు దిఅన్నారు. అలాంటి నాయకుడి గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడడం నీ స్థాయి కాదన్నారు. కనీసం మా నాయకుడు శ్రీధర్ రెడ్డి పుట్టపర్తి లోనే గణేష్ సర్కిల్ వైయస్సార్ కార్యాల యంలోనే అందు బాటులోనే ఉంటాడని , చేతనైతే. దమ్ముంటే ఒక్కసారి మా నాయకుడిని ఇంటి ముందర గేటు టచ్ చేసి చూస్తే దమ్మ ధైర్యమున్న నాయ కుడివేనని తర్వాత పరిణామాలు ఎలా ఉంటాయో నీకే తెలుస్తాయన్నారు. ఎవరైనా విమర్శలు చేస్తారే కానీ నీలాగా దద్దమ్మ లాగా విమర్శలు చేయర న్నారు. మీ నాయకు లు మాజీ మంత్రి పల్లె ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలను విమర్శిస్తే నీకు రోషం పుట్టుకు వచ్చిందా. కూటమి ప్రభుత్వంలో కనీసం పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో మీరు మీ నాయకులు విఫల మయ్యారని విమర్శిం చారు. మేము కూడా నీ లాగానే విమర్శ చేయవచ్చు కానీ మాకు కూడా విజ్ఞత పెద్దలను గౌరవించడం మా సాంప్రదాయంగా మా నాయకులు మాకు నేర్పించారని తెలిపారు. మీ నాయకుడు పవన్ కళ్యాణ్ ఇలానే నాయకులు ప్రజలను అసభ్యకర మైనరీతిలో దూషణలు చేయమని నీకేమై నా చెప్పాడా? అని, ప్రశ్నించారు. మా కార్యకర్తలు, మేము, మా నాయకులు నీ స్థాయిలోనే విమర్శలు చేయడానికి మేము సిద్ధంగా ఉంటాం. కానీ మాకు ఎవరిపైన దూషణలు చేయాలని విమర్శలు గుప్పించా లని నాకు లేదు ఇప్పటికైనా నీవు గుర్తుంచుకొని మసులుకోవాలని హితవు పలికారు . అంతేకాకుండా కల్తీ మద్యం తాగి కల్తీ మాటలు మాట్లాడడం మీకు మీ నాయకులకే చెల్లుబాటు అవుతుం దని ఇవి విన్న ప్రజలు మిమ్మల్ని చీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నా యన్నారు. మేము సైతం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని.ఇప్ప టివరకు కూడా ఏ రోజు అగౌరవంగా మాట్లాడిన సంద ర్భాలు లేవన్నారు. భవిష్యత్తులో పిచ్చి ప్రేలాపనలు చేస్తే నీకు చేయాల్సిన పని చేయవలసి ఉంటుం దని ఘాటుగానే హెచ్చరించారు.

# కుష్టు వ్యాధి ఆరోగ్య సమస్యనే కాదు.. సామాజిక సమస్య



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** కుష్టి వ్యాధి కేవలం ఆరోగ్య సమస్యగా మాత్రమే కాకుండా సామాజిక సమస్యగా కూడా అధికంగా పరిగణింపబడుతోందని, ప్రజల ఆలోచనల్లో ఉన్నఈ అపోహను తొలగించి బహుళ ఔషధ విధానం ద్వారా ఈ వ్యాధిని ముందస్తు జాగ్రత్తలతో నయం చేసుకోవచ్చని ఈ ఆరోగ్య విద్యను ప్రజలందరికీ బోధించి అవగాహన కల్పించ వలసిన అవసరం చాలా ఉందని వైద్యాధికారి డాక్టర్ కమల్ రోహిత్ తెలిపారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సిబ్బందికి ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమం నందు ఆయన పాల్గొంటూ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి పట్ల ఉన్న అపోహలు నమ్మకాలను తొలగించి వారికి అంగవైకల్యం ఏర్పడే ప్రమాద పరిస్థితి నుండి రక్షించాలని నిర్వహించబోయే లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కార్యక్రమంను పారదర్శకతతో జరపాలని కుష్టు అనుమానిత కేసులను నిర్ధారిస్తూ చికిత్స అందజేయాలని సూచించారు. కార్యక్రమం ఏర్పాట్ల వివరాలు తెలియ జేస్తూ 17 నుండి 30 వరకు 14 రోజులు పా టు ఆశ, మగ వాలంటీర్, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటా సర్వే చేస్తూ వ్యాధి అనుమానిత వ్యక్తులు అందరిని నమోదు చేస్తూ శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, నరాల బలహీన త, చేతి కాళ్ళ వ్రేళ్లు వంగిపోవడం, సింహం వంటి ముఖము అంశాలను పరిశీలిస్తూ అనుమానించినప్పుడు వివరాలు నమోదు చేస్తూ తదుపరి కుష్టు వ్యాధి ఆరోగ్య సేవలు పొందటానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ప్రమీల, దిల్ షాద్, రామకృష్ణమ్మ, మీట్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్,ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్పకు ఘన సన్మానం

## - వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ టిడిపల్లి రంగనాథ్



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పలారం గ్రామంలో శనివారం వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్పను జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ టీడీపల్లి రంగనాథ్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ జనరల్ సెక్రెటరీగా తనకు అవకాశం కల్పించిన వైయస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్పకు రంగనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈర లక్కప్పకు ఆయన శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, మడకశిర పట్టణ ఉపాధ్యక్షులు గోపిలి, లిసీనియర్ నాయకులు హరే సముద్రం లక్ష్మీనారాయణ, చత్రం పంచాయతీ ఉపాధ్యక్షులు అశ్వత్ నారాయణ, జక్కేపల్లి హరి, రాజు, గంగ, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతి రేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండలం దిగువ తొట్లపల్లి పంచాయతీ ముల్లోలపల్లి గ్రామం లో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో దేశాయి సంజీవ రెడ్డి, బుగిడే బీరప్ప, బుగిడే సూరి,సర్పంచ్ రామచంద్రారెడ్డి ,ఎంపీటీసీ హేమ శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, వార్డ్ మెంబర్ బి వెంకట రమణ, అమీర్, తుమ్మ లప్ప, బి. నాగేష్, బి నాగేంద్ర, భాను ప్రకాష్, , కె వెంకటరమణ, శేఖర్,బి.రాజేష్, శేషాద్రి,వేణు గోపాల్ ,కే మల్లికార్జున ,కాంతమ్మ ,బి రవి, సూరి, రాజు, నాగేష్, సిద్ధమ్మ, రమాదేవి,నాగార్జున ఎం. చంద్ర, నరసింహులు, వేమన్న, ఆదినా రాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగార్జున, శ్రీనాథ, కాంతమ్మ, రవి, సూరి ,రాజు, కర్ణ శ్రీనివాసులు, నారాయణమ్మ, భవాని, నారాయణమ్మ ,అనిల్, రామానుజులు, మండ్లిపల్లి మాధవరెడ్డి, పోరెడ్డి హరినాథ్ రెడ్డి, నరేంద్ర సూర్య నారాయణ, తాహిర్, శ్రీరాములు, భయ్యా రెడ్డి, రమేష్ నాయక్, అబ్దుల్ రసూల్, రెడ్డప్ప రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మండ్లిపల్లి గంగాధర్, వేణు, నరసింహులు, మరాలపల్లి ఆది, రమణ నాయక్, చంద్ర నాయక్, శంకర్ రెడ్డి, కుల్లాయప్ప, యశ్వంత్ రెడ్డి, యం బీ నరసింహులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెండో రోజు పుస్తక పఠనం



**నల్లమాడ,మేజర్ న్యూస్ :** 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పుస్తక పఠనం ఎలా చదవాలి, పుస్తకాలు యొక్క ఆవశ్యకత గురించి గ్రంథాలయ అధికారిని శకుంతలాబాయి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** మొక్కజొన్న పండించడం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏ పి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కు శనివారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఎడాది పెనుకొండ తో పాటు,జిల్లా వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న పంటను ఎక్కువగా పండించారనీ సాగు చేయడానికి పెట్టుబడి ఎక్కువైందని, కానీ పంటకు గిట్టుబాటు ధర లభించలేదని, పెట్టుబడి ఖర్చులు పెరిగాయి, కానీ గిట్టుబాటు ధర లేదనీ, దళారులు కేవలం 1650/- నుంచి 175%శీ%/- రూపాయలకు మాత్రమే కొనడం వలన రైతులు నష్ట పోతున్నారనీ.కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసి క్వింటాలు 2600/-గిట్టుబాటు ధర కల్పించాలని ఇదే విషయాన్ని రైతులు పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించామని రైతుల పట్ల కనికరం చూపలేదనీ వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలని ఏ పీ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు వేంకటేష్, ఫిరంగి ప్రవీణ్ కుమార్,సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు పైపల్లి గంగాధర్, తదితరులు ఉన్నారు.

# 30న కడపలో భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సుకు తరలిరండి

## -పోస్టర్ల ఆవిష్కరణలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏ.రాజేష్‌గౌడ్ పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ భవన నిర్మాణ కార్మికుల రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సు ఈనెల 30న కడప జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ప్రాంతీయ సదస్సు పోస్టర్లను జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో వారు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ.రాజేష్‌గౌడ్, వి.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులకు సరైన ఉపాధి, గిట్టుబాటు కూలీ కరువై..మరోవైపు.. ప్రభుత్వాల నుండి హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాలు అందకపోవడంతో దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ.. 2019లో అప్పుగి వైఎస్ జగన్ ప్రభుత్వం జివో నెం. 1214ను జారీ చేయడంతో క్లైయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2024 ఎన్నికల ముందు కూటమి నాయకులు మా ప్రభుత్వం



అధికారంలోకి వస్తే..భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరిస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి 18 నెలలు కావాస్తున్నా..సంక్షేమ బోర్డును పునరుద్దరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. సంక్షేమ బోర్డు పునరుద్దరణే లక్ష్యంగా ఈనెల 30న కడపలో నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సులో భవిష్యత్ పోరాట రూపకల్పన చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.క్రిష్ణుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డోన్ రామాంజినేయులు, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మన్న, ఉపాధ్యక్షులు శివంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, ఉలిగప్ప, మధు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.